**జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గుర్తుతో మజ్లిస్ పోటీ**




# PCW
## తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

**నాయిని రాజేందర్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు**




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 289 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- మంగళవారం 14 అక్టోబర్ 2025


# ప్రధాని మోడీతో చంద్రబాబు భేటీ

**- ఏపి పర్యటనకు ప్రత్యేకంగా ఆహ్వానం**



**న్యూఢిల్లీ,అక్టోబర్13(పిసిడబ్ల్యూ న్యూస్):** ఢిల్లీ వెళ్లిన సిఎం చంద్రబాబు నాయుడు ప్రధాని నరేంద్రమోదీతో భేటీ అయ్యారు. 45 నిమిషాల పాటు ఈ భేటీ జరిగింది. వివిధ అంశాలపై చర్చించారు. సీఎం వెంట కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, తెదేపా పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు ఉన్నారు. కర్నూలులో ఈ నెల 16న 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్' కార్యక్రమానికి, విశాఖలో మిగతా2లో...



# శాంతి ఒప్పందంలో బందీల విడుదల

**- స్వాగతించిన ప్రధాని మోడీ**

**న్యూఢిల్లీ,అక్టోబర్13(పిసిడబ్ల్యూ న్యూస్):** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదించిన 20 సూత్రాల శాంతి ప్రణాళికలో భాగంగా సజీవంగా ఉన్న 20 మంది ఇజ్రాయెలీ బందీలను హమాస్ విడుదల చేయడాన్ని ప్రధాని మోదీ స్వాగతించారు. పశ్చిమాసియాలో శాంతిని నెలకొల్పేందుకు ట్రంప్ చేస్తున్న ప్రయత్నాలకు మద్దతు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. రెండేళ్లకు పైగా హమాస్ చెరలో ఉన్న బందీల విడుదలను స్వాగతిస్తున్నాం. బందీల స్వేచ్ఛ.. సంబంధిత కుటుంబాల ధైర్యానికి, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ స్థిరమైన శాంతి ప్రయత్నాలకు, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు దృఢ సంకల్పానికి గుర్తింపుగా నిలుస్తోంది. మిగతా2లో...

# సంక్షేమ హాస్టళ్లకు సత్వర చికిత్స

**హాస్టల్ వ్యవస్థలో అకౌంటబిలిటీ రావాలి**

**విద్యార్థులు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందికి ఫేస్ రికగ్నేషన్**

**టెక్నాలజీ ద్వారా విద్యార్థులకు అందించే భోజనంపై క్వాలిటీ చెక్**

**సంక్షేమ హాస్టళ్ల పనితీరుపై అధికారులతో సీఎం రేవంత్ ఉన్నతస్థాయి సమీక్ష**





**హైదరాబాద్,అక్టోబర్13(పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. పూర్తిస్థాయి డేటాతో సంక్షేమ హాస్టళ్ల వ్యవస్థలో అకౌంటబిలిటీ ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. హాస్టళ్లలో విద్యార్థులు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందిని పూర్తిగా ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్ పరిధిలోకి తీసుకురావాలన్నారు. సంక్షేమ విభాగాల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం సమీక్ష నిర్వహించారు. వివిధ సంక్షేమ విభాగాల ఉన్నతాధికారుల తో కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం సమీక్ష నిర్వహించారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వివిధ సంక్షేమ విభాగాల ఉన్నతాధికారులు హాజరయ్యారు.బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగుల సంక్షేమ విభాగాల మిగతా2లో...

# కరూర్ తొక్కిసలాట ఘటన

**సిబిఐ విచారణకు సుప్రీం ఆదేశం**

**జస్టిస్ అజయ్ రస్తోగి నేతృత్వంలో త్రిసభ్య కమిటీ ఏర్పాటు**





# యుద్ధవిరమణ వేళ ఇజ్రాయిల్‌లో ట్రంప్ పర్యటన

**పార్లమెంటులో ప్రసంగం..స్వాగతించిన ఎంపిలు**

**ప్రధాని నెతన్యాహుకు ట్రంప్ అభినందనలు**

**అమెరికా అండ ఎల్లవేళలా ఉంటుందని హామీ**







# అద్భుతంగా మేడారం అభివృద్ధి

**గడువు లోగా పనులు పూర్తి చేయాల్సిందే**

**మంత్రి సీతక్కతో కలసి మేడారం పనులపై సమీక్ష**

**70 కోట్ల కాంట్రాక్ట్ కోసం కక్కుర్తి పడే మనిషిని కాదు**

**మీడియా సమావేశంలో మంత్రి పొంగులేటి వ్యాఖ్య**

**ములుగు,అక్టోబర్13(పిసిడబ్ల్యూ న్యూస్):** మేడారం అభివృద్ధికి రూ.212 కోట్ల నిధులతో మాస్టర్ ప్లాన్ రూపొందించామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మిగతా2లో...

# రాహుల్ ఓట్ చోరీ వ్యాఖ్యలపై విచారణ


- **పిల్‌ను తిరస్కరించిన సుప్రీం ధర్మాసనం**
- **ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించాలన ఆదేశం**



**న్యూఢిల్లీ, 13(పిసిడబ్ల్యూ న్యూస్):** రాహుల్ చేసిన ఓట్ చోరీ వ్యాఖ్యలపై సిట్ విచారణ కోరుతూ దాఖలైన పిల్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. రాహుల్ ఆరోపణలపై విచారణకు మాజీ జడ్జి సారథ్యంలో ప్రత్యేక విచారణ బృందం ఏర్పాటు చేయాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజనాల వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు సోమవారంనాడు తోసిపుచ్చింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాలా బాగ్చిలతో కూడిన ధర్మాసనం పిల్‌ను విచారించేందుకు నిరాకరించింది. ఈ అంశంపై ఎన్నికల కమిషన్ ను ఆశ్రయించాలని పిటిషనర్‌కు సూచించింది. తాను ఫిర్యాదు చేసినప్పటికీ ఎన్నికల సంఘం ఎటువంటి చర్యలు తీసుకోవట్లేదని పిటిషనర్ మిగతా2లో...


# ఇచ్చిన హామీలకు రేవంత్ మంగళం

- **వారికి చెక్ పెట్టాలంటే బిఆర్ఎస్ గెలవాలి**
- **కారు-బుల్డోజర్ ఫైట్‌లో మనదే గెలుపు**
- **బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్**



**హైదరాబాద్,13(పిసిడబ్ల్యూ న్యూస్):** బుల్డోజర్ పాలనను అడ్డుకోవడానికి కారుకు ఓటేయాలని కెటిఆర్ ఆన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాజకీయంగా ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించాలనే ఆకాంక్ష ప్రజల్లో ఉందని కేటీఆర్ అన్నారు. జూబ్లీహిల్స్‌లో మన గెలుపు ఖాయం, మెజార్టీ తెచ్చుకోవడమే మన చేతుల్లో ఉందని తాజాగా జరిగిన సభలో ఆయన వ్యాఖ్యానించారు. ఈ నెల రోజులు ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ చేసిన మోసం ప్రజలకు చెప్పాలని.. కారు, బుల్డోజర్ మధ్య యుద్ధం జరుగుతుందని, రాష్ట్రం అంతా జూబ్లీహిల్స్ వైపు చూస్తోందని ఆయన అన్నారు. అలాగే అజారుద్దీన్‌కు ఎమ్మెల్సీ ఇస్తామని రేవంత్ రెడ్డి ఒక కాగితం ఇచ్చాడు. కానీ, కోర్టు కేసులో ఉన్న అజారుద్దీన్‌కు ఎమ్మెల్సీ రావడం మిగతా2లో...

# ఐపిఎస్ అధికారి పూరన్ కుటుంబానికి భట్టి పరామర్శ




**హైదరాబాద్,13(పిసిడబ్ల్యూ న్యూస్):** చండీఘడ్‌లో ఆత్మహత్య చేసుకున్న దళిత ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ కుటుంబ సభ్యులను తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సోమవారం పరామర్శించారు. పూరన్ కుమార్ సహచరి ఐఏఎస్ అమనీత్‌ను, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఐపీఎస్ అధికారి ఆత్మహత్యకు దారితీసిన పరిస్థితులను డిప్యూటీ సీఎం అడిగి తెలుసుకున్నారు. మిగతా2లో...

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నోటిఫికేషన్ విడుదల

**21 వరకు నామినేషన్ల స్వీకరణ**

**22న నామినేషన్ల పరిశీలన**

**24న నామినేషన్ల ఉపసంహరణ గడువు**







# లంచం తీసుకుంటే చూస్తూ ఊరుకోం

**- సివిల్ తగాదాల్లో తలదూరిస్తే కఠిన చర్యలు**

**- రాష్ట్ర పోలీస్ సిబ్బందికి డిజిపి హెచ్చరిక**

# అద్భుతంగా మేడారం అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

నిధులు ఎక్కువైనా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని, మేడారంలో భక్తులకు అన్ని రకాల సదుపాయాలు ఉండాలని సూచించారు. అభివృద్ధి పనులపై అందరి సూచనలు తీసుకుంటాం. కేవలం ప్రాంగణం అభివృద్ధి కోసమే రూ.101 కోట్లు కేటాయించామన్నారు. ఎంత ఖర్చయినా సరే.. మేడారం ప్రాంగణాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతాం అని తెలిపారు. మేడారం అభివృద్ధి పనులను మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస రెడ్డి పరిశీలించారు. మేడారం గద్దెల ప్రాంగణ పునర్నిర్మాణ పనులపై అధికారులతో సమీక్షించారు. నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తుల భద్రత, రక్షణకు ప్రాధాన్యత ఇస్తూ ఆధునీకరణ పనులు చేస్తున్నట్లు తెలిపారు మంత్రి. 90 రోజుల్లో పనులు పూర్తి చేస్తామని అన్నారు. రాతి కట్టడాలకు కావల్సిన గ్రానైట్ పొరుగు రాష్ట్రాల నుండి తెప్పిస్తున్నట్లు చెప్పారు. శాశ్వత ప్రతిపాదకన పనులు చేస్తున్నామని అన్నారు.ఆదివాసీల ఆచార సంప్రదాయాలకు విఘాతం కలుగకుండా నిర్మాణాలు చేపట్టబోతున్నట్లు తెలిపారు. గత జాతరకు కోటిమంది భక్తులు హాజరయ్యారని.. ఈసారి భక్తుల సంఖ్య డబుల్ అవుతుందని అంచనాలు వేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఇక ఇటీవల తనపై వచ్చిన విమర్శలపై కూడా మంత్రి పొంగులేటి స్పందించారు. నేను ఏంటో అందరికీ తెలుసు. రూ.70 కోట్ల కాంట్రాక్టు కోసం తాపత్రయపడే అవసరం లేదు. నాపై సహచర మంత్రులు ఫిర్యాదు చేశారంటే నమ్మబుద్ధి కావడం లేదు. నా మీద ఫిర్యాదు చేయడానికి అసలు ఏం ఉంది. సీతక్క, సురేఖ ఇద్దరూ సమ్మక్క-సారక్కలాగ పనిచేస్తున్నారని పొంగులేటి అన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అయితే తన శాఖలో, వరంగల్ జిల్లా రాజకీయాల్లో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పెత్తనం చేస్తున్నారని, ఆయన జోక్యం మితిమీరుతోందని దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, ఆమె భర్త కొండా మురళి శనివారం కాంగ్రెస్ అధిష్ఠానానికి ఫిర్యాదు చేశారని మంత్రి పీఆర్ఓ మీడియాకు ఒక ప్రకటనలో తెలిపిన విషయం తెలిసిందే.

# లంచం తీసుకుంటే చూస్తూ ఊరుకోం

**హైదరాబాద్,అక్టోబర్13(పిసిడబ్ల్యూ న్యూస్):** పోలీసులు లంచగొండులుగా మారినా, సివిల్ తగాదాల్లో తలదూర్చిన కఠిన చర్యలు తీసుకుంటామని డీజీపీ శివధర్ రెడ్డి హెచ్చరిచారు. పోలీస్ స్టేషన్‌లలో సివిల్ వివాదాలకు తావు లేదని డీజీపీ శివధర్ రెడ్డి స్పష్టం చేశారు. సివిల్ వివాదాల కోసం సివిల్ కోర్టులు ఉన్నాయని వివరించారు. పోలీస్ స్టేషన్ అడ్డాగా సివిల్ పంచాయితీ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. సోమవారం రాష్ట్ర పోలీస్ సిబ్బందికి డీజీపీ శివధర్ రెడ్డి లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలని డీజీపీ ప్రస్తావించారు. యూనిఫాం, అవినీతి ఒకే దగ్గర ఉండవని తేల్చి చెప్పారు. ఒక్క పోలీస్ అధికారి అయినా లంచం తీసుకుంటే డిపార్ట్‌మెంట్ మొత్తానికి చెడ్డ పేరు వస్తుందని చెప్పుకొచ్చారు. డిపార్ట్‌మెంట్‌లో లంచం తీసుకుంటే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. పోలీస్ సిబ్బంది వెల్ఫేర్ తన వ్యక్తిగత ప్రయారిటీ అని చెప్పుకొచ్చారు. ఫెయిర్ అండ్ ఫ్రెండ్లీ, ప్రొఫెషనల్ పోలీ సింగ్ తన ఫిలాసఫీ అని నొక్కిచెప్పారు డీజీపీ శివధర్ రెడ్డి. కేసు ల విషయంలో బేసిక్ పోలీసింగ్‌తో పాటు టెక్నాలజీని వాడాలని సూచించారు. పేద ప్రజలు ఆపదలో ఉంటే పోలీసులు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఆపదలో ఆదుకున్న వాళ్లని పేదలు ఎల్లప్పుడూ గుర్తు పెట్టుకుంటారని డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు.

# యుద్ధవిరమణ వేళ ఇజ్రాయిల్‌లో ట్రంప్ పర్యటన

**టెల్అవీవ్,అక్టోబర్13(పిసిడబ్ల్యూ న్యూస్):** హమాస్‌తో యుద్ధ విరమణను స్వాగతిస్తూ, ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహును అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రశంసించారు. థాంక్యూ వెరీమచ్ బీబీ, గొప్పపని చేశావని ప్రధాని బెంజమిన్ నెతన్యాహును పొగిడారు. రెండేళ్లుగా తమ చెరలో ఉన్న బందీలను హమాస్ విడిచిపెట్టిన తరుణంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇజ్రాయెల్‌లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఆ దేశ చట్టసభలో మాట్లాడుతూ.. మధ్యప్రాచ్యంలో సరికొత్త చరిత్ర ఉదయిస్తోంది. ఈ పవిత్ర భూమిలో శాంతి వీచికలు వీస్తుండగా ఆకాశం నిర్మలంగా మారింది. తుపాకులు మూగబోయాయి. ప్రస్తుతం అమెరికాలో ఉన్న స్వర్ణయుగం ఇజ్రాయెల్‌లో ప్రారంభమైంది. బందీలు తిరిగివచ్చారు. ఈ మాట చెప్పడం ఎంతో బాగుంది. కాల్పుల విరమణ ఒప్పందానికి సంబంధించి మేం సమయాన్ని వృథా చేస్తున్నామని చాలామంది అన్నారు. కానీ మేం సాధించాం అని ట్రంప్ అన్నారు. రెండో ప్రపంచయుద్ధంలో యూదులపై నాజీలు సాగించిన నరమేధం హోలోకాస్ట్ తర్వాత యూదులపై జరిగిన అత్యంత దారుణంగా 7 దాడులను అభివర్ణించారు. అమెరికా ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని బాధిత కుటుంబాలను ఉద్దేశించి పేర్కొన్నారు. అలాగే మధ్యప్రాచ్యంలో అమెరికా ప్రత్యేక రాయబారిగా ఉన్న స్టీవ్ విట్కాఫ్, తన అల్లుడు, సలహాదారుడు జేర్డ్ కుష్నర్‌ను ఈ సందర్భంగా కొనియాడారు. ఇజ్రాయెల్- హమాస్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదరడంలో వీరు కీలకపాత్ర పోషించారు. అయితే ట్రంప్ మాట్లాడుతోన్న సమయంలో కొందరు ఎంపీలు నిరసన వ్యక్తంచేశారు. మారణహోమం అంటూ నినాదాలు చేశారు. దాంతో వారిని చట్టసభ నుంచి బయటకు పంపివేశారు. ఈ నిరసనలపై ట్రంప్‌నకు స్పీకర్ క్షమాపణలు చెప్పారు. ఈ వ్యవహారమంతా గమనించిన ట్రంప్.. సమర్థవంతంగా పనిచేశారని చమత్కరించారు. దాంతో సభ్యులంతా చిరునవ్వులు చిందించారు. ఆ దేశ ప్రధాని నెతన్యాహుతో కలిసి జెరూసలెంలోని చట్టసభకు వెళ్లారు. అక్కడ ఇజ్రాయెల్ చట్టసభ్యులు అగ్రరాజ్య అధ్యక్షుడికి ఘన స్వాగతం పలికారు. కాల్పులు ఒప్పందం చేసినందుకు గానూ.. రెండున్నర నిమిషాలు పాటు లేచి నిలబడి కరతాళధ్వనులతో కృతజ్ఞతలు తెలియజేశారు. ఇజ్రాయెల్‌కు అమెరికా ఎప్పుడూ తోడుగా ఉంటుందని హామీనిచ్చారు. ఇజ్రాయెల్ పార్లమెంట్‌లో కాస్త గందరగోళం నెలకొంది. ట్రంప్ మాట్లాడుతున్న సమయంలో పాలస్తీనా-ఇజ్రాయెల్ జాయింట్ పొలిటికల్ పార్టీకి చెందిన ఎంపీ ప్లకార్డు ప్రదర్శించారు. 'పాలస్తీనాను గుర్తించాలి' అంటూ నినాదాలు చేశారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నోటిఫికేషన్ విడుదల

**హైదరాబాద్,అక్టోబర్13(పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నికకు సంబంధించిన నోటిఫికేషన్ షెడ్యూల్ విడుదలైంది. ఈ ఎన్నికల ప్రక్రియకు సంబంధించి గెజిట్ నోటిఫికేషన్ విడుదల కావడంతో నామినేషన్ల పర్వం మొదలయ్యింది. నామినేషన్లను స్వీకరించడానికి చివరి తేదీ అక్టోబర్ 21 మంగళవారంగా నిర్ణయించింది. . అలాగే నామినేషన్ల పరిశీలన అక్టోబర్ 22 బుధవారం నాడు జరుగుతుంది. అభ్యర్థిత్వం ఉపసంహరణకు చివరి తేదీగా అక్టోబర్ 24 శుక్రవారంగా నిర్ణయించారు. పోలింగ్ నవంబర్ 11న నిర్వహిస్తారు. అలాగే ఓట్ల లెక్కింపు నవంబర్ 14న జరిపి అదేరోజు ఫలితం ప్రకటిస్తారు. అభ్యర్థులు తమ నామినేషన్లను షేక్‌పేట్ తాసీల్దార్ కార్యాలయంలోని రిటర్నింగ్ అధికారికి సమర్పించాలి. నామినేషన్లను ఫారం-2బిలో దాఖలు చేయాల్సి ఉంటుంది. అభ్యర్థి తప్పనిసరిగా ఫారం-26లో అఫిడవిట్‌ను సమర్పించాలి. అన్ని పత్రాలపై అభ్యర్థి సంతకం, నోటరీ సంతకం, నోటరీ సీల్‌తో నోటరైజ్ చేయాలి. అక్టోబర్ 19 ఆదివారం, అక్టోబర్ 20 దీపావళి తేదీల్లో పబ్లిక్ సెలవులు కారణంగా నామినేషన్లను స్వీకరించబడవు. ఇక ఈ ఉప ఎన్నికల్లో పోటీ చేయడానికి అభ్యర్థికి కనీసం 25 సంవత్సరాలు నిండి ఉండాలి. గుర్తింపు పొందిన పార్టీల అభ్యర్థులకు నియోజకవర్గానికి చెందిన ఒక్క ఓటరు ప్రపోజర్‌గా ఉండాలి. ఇతర అభ్యర్థులకు మాత్రం నియోజకవర్గానికి చెందిన పది మంది ఓటర్లు ప్రపోజర్లుగా ఉండాలి. అలాగే సెక్యూరిటీ డిపాజిట్ విషయానికి వస్తే జనరల్ కేటగిరీకి రూ.10,000, ఎస్సీ/ఎస్టీ కేటగిరీకి కుల ధృవీకరణ పత్రంతో పాటు రూ.5,000 నగదు చెల్లించాలి.

# జూబ్లీహిల్‌లో కాంగ్రెస్ గుర్తుతో మజ్లిస్ పోటీ

- బిఆర్ఎస్, కాంగ్రెస్‌ల తీరును ప్రజలు గుర్తించారు
- బిజెపికే గెలుపు అవకాశాల ఉన్నాయి
- నేడు అభ్యర్థిని ప్రకటిస్తామన్న రామచంద్రరావు



**హైదరాబాద్,అక్టోబర్13(పిసిడబ్ల్యూ న్యూస్):** జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నికకు సంబంధించిన నోటిఫికేషన్ షెడ్యూల్ విడుదలైంది. ఇందుకు సంబంధించి ప్రధాన పార్టీలు వారి అభ్యర్థుల ఖరారుపై సన్నాహాలు మరింత దూకుడును పెంచాయి. రాష్ట్ర బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు మాట్లాడుతూ.. అనేక మంది విద్యావంతులు, మేధావులు బీజేపీలో చేరుతున్నారని.. మంగళవారం నాటికి జూబ్లీహిల్స్ బీజేపీ అభ్యర్థిని ప్రకటిస్తామన్నారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో రామచందర్‌రావు మీడియాతో మాట్లాడారు .అక్కడ కాంగ్రెస్ పోటీ చేస్తుందా, లేక మజ్లిస్ పోటీ చేస్తుందా అనేది ప్రజలు గమనించాలని ఆయన అన్నారు. ప్రస్తుతం మజ్లిస్ అభ్యర్థి కాంగ్రెస్ గుర్తుపై పోటీ చేస్తున్నాడు. హస్తం గుర్తుతోనే పతంగిని ఎగరేస్తున్నారు. ఇది జూబ్లీహిల్స్ ప్రజలను మోసం చేయడమే అని అన్నారు. ఇకపోతే, జూబ్లీహిల్స్‌ను ప్రభుత్వాలు పూర్తిగా నిర్లక్ష్యం చేశాయని.. అక్కడ ఒక్క ప్రభుత్వ కార్యాలయం కూడా లేదన్నారు. ఇంకా కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని.. అవన్నీ 420 కేసులే అన్నారు. బీజేపీనే గెలిపించాలని ప్రజలను కోరుతున్నామని ఆయన అన్నారు. నిజమైన ప్రతిపక్షంగా మేమే కాంగ్రెస్‌ను నిలదీస్తాం అని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా, బిఆర్ఎస్ పార్టీలో గెలిచినవాళ్లు ఆ పార్టీలో ఉంటారో లేదో తెలియదన్నారు.కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గతంలో మజ్లిస్ నుంచి పోటీ చేశారన్నారు. కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత మజ్లిస్ అధినేతను ఆయన కలిశారని ఆరోపించారు. జూబ్లీహిల్స్ ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి పాలనను జూబ్లీహిల్స్ ప్రజలు చూశారు. ఈ రెండు పార్టీలు నగరాన్ని అధ్వానంగా తయారు చేశాయి. విశ్వనగరం చేస్తామన్న భారత రాష్ట్ర సమితి.. విషాద నగరంగా మార్చింది. జూబ్లీహిల్స్ ప్రజలు భాజపాను ఆదరించాలి. నియోజకవర్గంలోని మేధావులు, సినీ ప్రముఖులు మా పార్టీకి ఓటు వేస్తారని ఆశిస్తున్నామని ఆయన తెలిపారు.

# సంక్షేమ హాస్టళ్లకు సత్వర చికిత్స

(మొదటి పేజీ తరువాయి)

పనితీరు, పథకాల అమలుపై ఈ సమావేశంలో చర్చించారు. విద్యార్థులకు అందించే భోజనం క్వాలిటీ చెక్‌కు టెక్నాలజీని ఉపయోగించుకోవాలని.. విద్యార్థులకు సరైన పోషకాలతో కూడిన పౌష్టిక ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హాస్టళ్లలో విద్యార్థులకు అందించే దుస్తులు, పుస్తకాలు వారికి చేరుతున్నాయో లేదో ధ్రువీకరించాలని తెలిపారు. మౌలిక వసతులకు సంబంధించి ప్రతీ హాస్టల్‌లో పరిస్థితులపై పూర్తిస్థాయి డేటాను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్డేట్ చేసేలా చర్యలు తీసుకోవాలని.. ఇందుకు అవసరమైన టెక్నాలజీని ఉపయోగించుకోవాలని సూచనలు చేశారు సీఎం. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని సమీక్షించేందుకు ప్రత్యేక విధానం అనుసరించాలన్నారు. ఇందుకు సంబంధించి ఏరియలవారీగా హాస్టళ్లను సమీపంలో ఉన్న మెడికల్ కళాశాలలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్‌తో లింక్ చేయాలని ఆదేశించారు. తరచూ హాస్టళ్లను సందర్శించి హెల్త్ చెకప్స్ చేసేలా చూడాలన్నారు. రాష్ట్రంలో సంక్షేమ హాస్టళ్లకు సంబంధించి.. ప్రతీ నెలా గ్రీన్ ఛానల్‌లో నిధులు అందించేందుకు యాక్షన్ ప్లాన్ రూపొందించాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. పూర్తి డేటాతో సంక్షేమ హాస్టళ్ల వ్యవస్థలో జవాబుదారీతనం కనిపించాలని స్పష్టం చేశారు. విద్యార్థులకు అందించే భోజనం నాణ్యతను సాంకేతిక పరిజ్ఞానంతో తనిఖీ చేయాలన్నారు. విద్యార్థులకు సరైన పోషకాలతో కూడిన పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి హాస్టల్‌లో మౌలిక సదుపాయాలపై పూర్తి స్థాయి డేటాను సాంకేతిక పరిజ్ఞానంతో ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని సమీక్షించేందుకు ప్రత్యేక విధానం అనుసరించాలని, హాస్టళ్లను సమీపంలోని వైద్య కళాశాలలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లకు అనుసంధానం చేయాలని సీఎం సూచించారు. అధికారులు తరచూ హాస్టళ్లను సందర్శించి ఆరోగ్య తనిఖీలు చేయాలని దిశానిర్దేశం చేశారు.

# ప్రధాని మోడీతో చంద్రబాబు భేటీ

(మొదటి పేజీ తరువాయి)

జరిగే సీఐఐ సదస్సుకు ప్రధానిని చంద్రబాబు ఆహ్వానించారు. ప్రజాసేవలో 25 ఏళ్లు గడిచిన సందర్భంగా ప్రధానికి అభినందనలు తెలిపారు. జీఎస్టీ సంస్కరణలపై ఏపీ తరఫున ప్రధానికి కృతజ్ఞతలు చెప్పినట్లు భేటీ అనంతరం చంద్రబాబు చెప్పారు. ఎక్స్‌లో పోస్టు చేశారు. ఇదిలావుంటే 16న సిఎం శ్రీశైలం పర్యటన ఖరారు అయ్యింది. ఈ మేరకు ఏర్పాట్లు కూడా చేస్తున్నారు.

# శాంతి ఒప్పందంలో బందీల విడుదల

(మొదటి పేజీ తరువాయి)

పశ్చిమాసియా ప్రాంతంలో శాంతిని నెలకొల్పేందుకు ట్రంప్ చిత్తశుద్ధితో చేస్తున్న ప్రయత్నాలకు మద్దతు ఇస్తున్నాం' అని పేర్కొంటూ ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. ట్రంప్ ప్రతిపాదిత శాంతి ప్రణాళిక తొలిదశలో భాగంగా ఇజ్రాయెల్, హమాస్‌లు ఇటీవల కాల్పుల విరమణకు అంగీకరించాయి. ఈ క్రమంలోనే నేడు 20 మంది సజీవ బందీలను హమాస్ అప్పగించింది. 28మంది ఇజ్రాయెల్ పౌరుల మృతదేహాలను కూడా త్వరలోనే అప్పగించనుంది. ఇందుకు ప్రతిగా ఇజ్రాయెల్ కూడా పాలస్తీనా ఖైదీలను విడుదల చేసింది.

# కరూర్ తొక్కిసలాట ఘటన

**న్యూఢిల్లీ,అక్టోబర్13(పిసిడబ్ల్యూ న్యూస్):** టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ ఇటీవల కరూర్‌లో నిర్వహించిన ప్రచార ర్యాలీ ఘటనపై సుప్రీం కోర్టు సిబిఐ విచారణకు ఆదేశించింది. ఈ ఘటనలో కనీసం 41మంది దుర్మరణం చెందారు. తమిళనాట ఈ ఘటన తీవ్ర విషాదాన్ని నింపిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ ఘటనపై సీబీఐ దర్యాప్తునకు సుప్రీంకోర్టు ఆదేశించింది. సీబీఐ దర్యాప్తునకు మద్రాసు హైకోర్టు నిరాకరించడంతో పిటిషనర్లు సుప్రీంను ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం సీబీఐ దర్యాప్తునకు ఆదేశించింది. దర్యాప్తుపై పర్యవేక్షణకు సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ అజయ్ రస్తోగి నేతృత్వంలో ముగ్గురు సభ్యుల కమిటీని ఏర్పాటుచేసినట్లు తెలిపింది. కరూర్ తొక్కిసలాట నేపథ్యంలో పౌరుల ప్రాథమిక హక్కులపై జస్టిస్ జె.కె.మహేశ్వరి, ఎన్.వి.అంజరియాల తో కూడిన ధర్మాసనం ఆందోళన వ్యక్తం చేసింది. ఈ ఘటన దేశ ప్రజలను దిగ్భ్రాంతికి గురిచేసిందని పేర్కొంది. దీనిపై అన్ని పార్టీలు వ్యక్తంచేస్తున్న అనుమానాలు తొలగాలంటే సమగ్ర దర్యాప్తు అవసరమని.. అందువల్లే ఈ కేసును సీబీఐకి బదిలీ చేస్తున్నట్లు వెల్లడించింది. ప్రతినెలా కేసు పురోగతిని కోర్టుకు సమర్పించాలని సీబీఐని ఆదేశించింది. టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ కరూర్‌లో నిర్వహించిన ప్రచార ర్యాలీలో 41 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. కరూర్ తొక్కిసలాట ఘటనపై సిట్ దర్యాప్తునకు మద్రాస్ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వును విజయ్ ఇప్పటికే అత్యున్నత న్యాయస్థానంలో సవాల్ చేశారు. సీనియర్ ఐపీఎస్ అధికారి అస్రాగార్గ్ ఆధ్వర్యంలో సిట్ ఏర్పాటైంది. పోలీసుల దర్యాప్తు, అధికారుల పాత్రపై తాము ఇదివరకే ప్రశ్నలు లేవనెత్తినప్పటికీ.. రాష్ట్ర పోలీసు అధికారులతోనే మద్రాస్ హైకోర్టు సిట్‌ను ఏర్పాటుచేసిందని టీవీకే తన పిటిషన్‌లో పేర్కొంది.

# రాహుల్ ఓట్ చోరీ వ్యాఖ్యలపై విచారణ

(మొదటి పేజీ తరువాయి)

అత్యున్నత న్యాయస్థానానికి తెలియజేశారు. దీనిపై కోర్టు స్పందిస్తూ.. రాజకీయ అంశాలకు కోర్టులను వేదిక చేసుకోవద్దని.. ప్రత్యామ్నాయ మార్గాలు వెతుక్కోవాలని తేల్చి చెప్పింది. భాజపా, ఎన్నికల సంఘం కలిసి దేశంలో ఓట్ల చోరీకి పాల్పడుతున్నాయని కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీ ఆరోపిస్తున్నారు. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం దొంగిలించిన ఓట్లతో ఏర్పడిందంటూ రాహుల్ విమర్శించారు. ప్రధానమంత్రి కూడా ఓట్ల తస్కరణకు పాల్పడ్డారని ఆరోపించారు. కొందరు పారిశ్రామికవేత్తలకు ప్రయోజనం కలిగించేందుకు ప్రజల ఓటు హక్కును దొంగిలించేందుకు భాజపా ప్రయత్నిస్తోందని ఘాటు విమర్శలు చేశారు. త్వరలో బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇదేవిధంగా ఓట్లు దొంగలించడానికి కుట్ర పన్నుతున్నారన్నారు. మహారాష్ట్ర సహా ఇతర రాష్ట్రాల్లో ఓట్లు చోరీ చేయడంలో ఎన్డీయే ప్రభుత్వం విజయవంతమైందని.. బిహార్‌లో మాత్రం భాజపా, ఈసీని ఒక్క ఓటు కూడా చోరీ చేయనివ్వబోమని వ్యాఖ్యానించారు. కాగా రాహుల్ చేసిన ఆరోపణలు భాజపా నేతలు, ఎన్నికల కమిషన్ అధికారులు ఖండించారు. తాజాగా దీనిపై పిల్ వేయగా సుప్రీం తిరస్కరించింది. ఎన్నికల జాబితాలో పెద్దఎత్తున అవకతవకలు జరిగాయంటూ లోక్‌సభలో కాంగ్రెస్ విపక్ష నేత రాహుల్ గాంధీ ఇటీవల పలు సందర్భాల్లో ఆరోపించారు. బెంగళూరు సెంట్రల్, ఇతర నియోజకవర్గాల్లో ఎన్నికల జాబితా అవకతవకలపై ఆగస్టు 7న రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలను ఉటంకిస్తూ న్యాయవాది, కాంగ్రెస్ సభ్యుడు రోహిత్ పాండే ఈ పిటిషన్ వేశారు. ఎన్నికల జాబితా సన్నాహకాలు, నిర్వహణ, పబ్లికేషన్ విషయాల్లో ఈసీ పారదర్శకత, జవాబుదారీతనంతో వ్యవహరించేందుకు అవసరమైన మార్గదర్శకాలు జారీ చేయాలని కోర్టును ఆయన కోరారు. అర్థవంతమైన వెరిఫికేషన్, ఆడిట్, పబ్లిక్ స్క్రూటినీకి వీలుగా మెషీన్-రీడబుల్ ఫార్మెట్‌లో ఎన్నికల జాబితాను పబ్లిష్ చేయాలని కూడా కోరారు.

# ఇచ్చిన హామీలకు రేవంత్ మంగళం

(మొదటి పేజీ తరువాయి)

అసాధ్యం అన్న విషయం రేవంత్‌కే తెలుసునని ఎద్దేవా చేశారు. ఇది కేవలం ఓట్ల కోసమే చేస్తున్న రాజకీయ నాటకమని, గెలవలేక పక్క దారులు పడుతున్నారని ఆయంబ విమర్శలు గుప్పించారు. ఒక్క ఇంట్లోనే 40 దొంగ ఓట్లు రాయించుకున్నారని విమర్శించారు. గత ఎమ్మెల్యే గోపీనాథ్ మరణంపై ఆయన సంతాపం వ్యక్తం చేస్తూ.. ఆ కుటుంబం అనాథ కాదు. ఆ కుటుంబానికి మేమందరం అండగా ఉన్నాం. ఈరోజు బీఆర్ఎస్ కుటుంబ సభ్యులందరం జూబ్లీహిల్స్‌లో వారికి బలం ఇవ్వడానికి వచ్చాం అని అన్నారు. ఇక జూబ్లీహిల్స్‌లో పోరు మొదలైందని.. ప్రజలు మన దిక్కు ఉన్నారని, నిజం మన దిక్కు ఉంది, ధర్మం మన దిక్కు ఉందని ఆయన అన్నారు. కాంగ్రెస్ మోసం చేసినందుకు ప్రజలు స్వయంగా సమాధానం చెబుతారని.. మోసపోయిన ప్రజలు, ముఖ్యంగా మహిళలు, ఈసారి కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పే సమయం వచ్చిందని పేర్కొన్నారు. ఈ నెల రోజులు ప్రతి కార్యకర్త ఇంటింటికి వెళ్లి నిజం చెప్పాలని.. జూబ్లీహిల్స్‌లో గులాబీ జెండా ఎగరడం మనందరి లక్ష్యం కావాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పెద్దలు ముసలమ్మలకు, ముసలయ్యలకు నెలకు రూ.4000 ఇస్తామని చెప్పారు. ఇప్పుడు 24 నెలలు గడిచాయి.. ఒక్క పైసా ఇచ్చారా? బాకీ మొత్తం రూ.48,000 అయ్యింది. అలాగే 18 ఏళ్లు నిండిన ఆడబిడ్డలకు నెలకు రూ.2,500 ఇస్తామని చెప్పిన హామీ కూడా నెరవేర్చలేదు. నిరుద్యోగ భృతి, మహాలక్ష్మి పథకం అన్నీ మాటలకే పరిమితం అయ్యాయని కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన బాకీల లెక్కను ప్రజల ఇంటింటికీ తీసుకెళ్లాలి. ప్రతి ముసలమ్మకు రూ.48,000, ప్రతి మహిళకు రూ.50,000 బాకీ ఉన్నదని బాకీ కార్డుతో చెప్పాలి. ఈ సారి కాంగ్రెస్ మోసానికి తగిన బుద్ధి చెప్పే సమయం వచ్చిందని కేటీఆర్ అన్నారు.

# ఐపిఎస్ అధికారి పూరన్ కుటుంబానికి భట్టి పరామర్శ

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ ప్రభుత్వం పూరన్ కుమార్ కుటుంబానికి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. పూరన్ కుమార్ సహచరి ఐఏఎస్ అమనీత్, కుటుంబ సభ్యులతో సీఎం రేవంత్ రెడ్డితో భట్టి ఫోన్‌లో మాట్లాడించారు. సీఎం రేవంత్ బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారని.. పూరన్ కుమార్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారని ఈ సందర్భండి భట్టి విక్రమార్క తెలిపారు. పూరన్ కుమార్ సహచరి ఐఏఎస్ అమనీత్‌ను పరామర్శించడానికి వచ్చిన హర్యానా చీఫ్ సెక్రటరీ అనురాగ్ రస్తోగితో డిప్యూటీ సీఎం విక్రమార్క మాట్లాడారు. ఈ ఘటనకు సంబంధించి సూసైడ్ నోట్ ఆధారంగా ఎంత పెద్ద వాళ్ళు ఉన్నా కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించి పూరన్ కుమార్ కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.

# రూ.251 కోట్లతో శ్రీ సమ్మక్క సారలమ్మ ఆలయాభివృద్ధి

● శాశ్వత అభివృద్ధి పనుల ద్వారా భక్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశం















**ములుగు అక్టోబర్13(పిసిడబ్ల్యూ న్యూస్):** అశేష భక్తుల కొంగుబంగారం అయిన శ్రీ సమ్మక్క సారలమ్మ ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం రూ.251 కోట్ల నిధులు ఖర్చు చేయనుందని ఉమ్మడి వరంగల్ ఇన్‌చార్జ్ మంత్రి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.సోమవారం ములుగు జిల్లా ఎస్.ఎస్. తాడ్వాయి మండలంలోని మేడారానికి హెలికాప్టర్‌లో విచ్చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్లకు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పి డాక్టర్ శబరిష్, ఐటీడీఏ పి.ఓ చిత్ర మిశ్రా ఘన స్వాగతం పలికారు.తదుపరి మంత్రులు మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం అమ్మవార్లను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**90 రోజుల్లో పనులు పూర్తి చేయాలి**

సమీక్షా సమావేశంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, 90 రోజుల్లో అభివృద్ధి పనులు పూర్తయ్యేలా మూడు షిఫ్టుల్లో నిరంతరం పని చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రకృతి ఒడిలో ఉన్నట్టుగా ఆలయ పరిసరాలు మానవ కల్పిత నిర్మాణాలతో కాకుండా ఆధ్యాత్మిక వాతావరణం నిలుపుకునేలా రూపకల్పన చేయాలని సూచించారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు మేడారం మహాజాతర పునరుద్ధరణ బాధ్యతలు ఇన్‌చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేపట్టారని తెలిపారు. అమ్మవార్ల పట్ల ఆయనకు ఉన్న భక్తి వల్ల భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దర్శన ఏర్పాట్లు జరుగుతున్నాయని పేర్కొన్నారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం పనులు నాణ్యత ప్రమాణాలతో సకాలంలో పూర్తి చేయాలని ఆమె సూచించారు.మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ, గతంలో జంపన్న వాగుపై వంతెన 45 రోజుల్లో పూర్తిచేసిన దృష్టాంతం ఉందని, ఇదే ఉత్సాహంతో ప్రస్తుత అభివృద్ధి పనులను కూడా పూర్తి చేయాలని కోరారు.మీడియా సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ,"2026 జనవరిలో జరగబోయే మేడారం సమ్మక్క సారలమ్మ మహాజాతరను ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా, తెలంగాణ కుంభమేళాగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతోంది" అని అన్నారు.భక్తులు అమ్మవార్లను అత్యంత దగ్గరగా దర్శించుకునేలా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు.గద్దెల పునరుద్ధరణ పనుల కోసం ఇప్పటికే రూ.101 కోట్ల నిధులు మంజూరు చేయగా, మరో రూ.71 కోట్ల పనుల కోసం టెండర్లు పిలిచినట్లు వెల్లడించారు.

**భక్తుల సౌకర్యం కోసం శాశ్వత అభివృద్ధి**

భక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మేడారం ప్రాంతాన్ని శాశ్వతంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. 2024 జాతర కంటే 2026 మహాజాతరలో భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు.సాయంత్రం 4.30 గంటలకు మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, ఎంపీ బలరాం నాయక్ హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్‌కు బయలుదేరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పి శబరిష్, ఐటీడీఏ పి.ఓ చిత్ర మిశ్రా, డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్ సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆర్డీవో వెంకటేష్, పూజారులు, ప్రజాప్రతినిధులు, ఆర్కిటెక్చర్ బృందం తదితరులు పాల్గొన్నారు.

# కాలనీని మరింతగా అభివృద్ధి చేస్తాం

● అధ్యక్ష కార్యదర్శులు ఎం. నరేష్ గౌడ్, ఆర్. నాగిరెడ్డి ● హెూరాహెూరీగా సాగిన బిపిఎం గ్రీన్ ల్యాండ్స్ కాలనీ ప్రత్యక్ష ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో విజయం ● అధ్యక్షులు మునుకుంట్ల నరేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి రావు నాగిరెడ్డి, ట్రెజరర్ మునుకుంట్ల ప్రదీప్ గౌడ్ ● ఎన్నికైన కార్యవర్గ సభ్యులను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన వివిధ పార్టీల నాయకులు, కాలనీ ప్రజలు ● కాలనీ సభ్యులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేసిన అధ్యక్ష , కార్యదర్శులు





**పీర్జాదిగూడ అక్టోబర్ 13(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రజలందరి సహకారంతో శక్తివంచన లేకుండా కాలనీని అన్ని విధాలుగా మరింతగా అభివృద్ధి చేస్తామని, కాలనీ సభ్యుల ఐక్యతే ముఖ్యమని, నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు మునుకుంట్ల నరేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి రావు నాగిరెడ్డి, కోశాధికారి మునుకుంట్ల ప్రదీప్ గౌడ్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం పీర్జాదిగూడ నగర పరిధిలోని 5వ డివిజన్ బీపీఎం గ్రీన్ ల్యాండ్స్ కాలనీ లో అడహాక్ కమిటీ ఆధ్వర్యంలో ప్రశాంత వాతావరణంలో కాలనీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలలో అధ్యక్షులుగా మునుకుంట్ల నరేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా రావు నాగిరెడ్డి, కోశాధికారిగా మునుకుంట్ల ప్రదీప్ గౌడ్ తమ ప్రత్యర్థుల పై అత్యధిక మెజారిటీ ఓట్లతో గెలుపొందారు.గెలుపొందిన కాలనీ కమిటీ సభ్యులను వివిధ పార్టీల నాయకులు కాలనీ ప్రజలు, మహిళలు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ర్యాలీగా బయలుదేరి పర్వతాపూర్ గ్రామ బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వాదం తీసుకున్నారు. శబరి గార్డెన్ వద్ద బాణాసంచా కాల్చుతూ ఆనందోత్సాహాలతో మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ కాలనీలో ఐక్యత అభివృద్ధికి పెద్దపీట వేస్తూ ప్రతి ఒక్కరి సహకారంతో పెండింగ్లో ఉన్న అన్ని పనులను ఒక్కొక్కటిగా పూర్తి చేస్తామని తెలిపారు. కాలనీలో సీసీ కెమెరాలు, హైమాస్ట్ లైట్లు కూడా ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు వేస్తున్నామని అన్నారు. ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో ఎల్లప్పుడూ ముందుంటామని హామీ ఇచ్చారు. కాలనీలో ఎలాంటి వివక్షకు తావు లేకుండా కుల మతాలకతీతంగా ప్రతి ఒక్కరం కలిసి మెలిసి ఉండాలని ఆకాంక్షించారు. ఏది ఏమైనా కాలనీ ప్రజల సమిష్టి కృషి పట్టుదల క్రమశిక్షణతో ఎన్నికలు జరిగాయని కాలనీ అడహాక్ సభ్యులందరికీ, ప్రజలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కమిటీ పదవీకాలం 3 సంవత్సరాలు ఉంటుందని కాలనీని మరింతగా అభివృద్ధి చేయాలని అడహాక్ కమిటీ సభ్యులైన ఎస్. సత్యనారాయణ, చేగూరి కుమార్, సిద్దేశ్వర్, ఎం.సదానందం పేర్కొన్నారు. అత్యంత పారదర్శకంగా క్రమశిక్షణతో ఎలాంటి విభేదాలు లేకుండా ఎన్నికలు నిర్వహించిన అడహాక్ కమిటీ సభ్యులను నూతనంగా ఎన్నికైన సభ్యులు ప్రశంసించారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దర్గా దయాకర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ మునుకుంట్ల సహదేవ్ గౌడ్, దుబ్బాక వెంకటేష్ గౌడ్, బద్దం మల్లారెడ్డి, దేశగోని శ్రీనివాస్ గౌడ్, జైహింద్ గౌడ్, శ్రీను నాయక్, 5వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మునుకుంట్ల కిరణ్ గౌడ్, చిలుముల అంజిరెడ్డి, మర్రి అంజిరెడ్డి, సుదర్శన్ రెడ్డి, గూడెం సత్యనారాయణ, 3, 4, 5 డివిజన్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిలు బొడిగె ఉదయరాజు గౌడ్, యాసారం నగేష్, ముదిగొండ రమేష్, మర్రి జంగారెడ్డి, దుబ్బాక బిక్షపతి, యాసారం వెంకటేష్, మునికుంట్ల సునీల్, రాజీవ్, యాదగిరి, సందీప్, దుబ్బాక వినోద్, విక్రం, సందీప్, రవిచంద్ర, ఎర్ర నరసింహ, బొడిగె సాయి, బొడిగె రాజు, కాలనీ సభ్యులు గోవుల కృష్ణ, ప్రసాద్, నగేష్ గుప్తా, ఎస్. సుధాకర్, ఆర్. వేణు, ఎఫ్. రామకృష్ణ, ఎం.వెంకటేష్, జలంధర్ రెడ్డి, రవీందర్, ప్రభాకర్, మన్నే. మహేష్, వివేక్ రెడ్డి, శేఖర్, సుధాకర్, రాజు, మురళి, అచ్యుతారావు, కే. రాము, జె రాజేష్, ఇస్మాయిల్, ఎస్. పరమేష్, కాలేరు కృష్ణ, జగన్నాథ్ శర్మ, కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుకు సీపీఐ, ఎస్టీయూ నాయకుల పరామర్శ





**హనుమకొండ అక్టోబర్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** టీయూడబ్ల్యూజే హన్మకొండ జిల్లా జనరల్ సెక్రటరీ, ప్రజాపక్షం దినపత్రిక స్టాఫ్ రిపోర్టర్ తోట సుధాకర్ తల్లి తోట వెంకటమ్మ ఈ నెల 5న అనారోగ్యంతో మృతి చెందగా పలువురు సీపీఐ, ఎస్టీయూ, అయిప్సో నాయకులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తోట వెంకటమ్మ మృతిపట్ల విచారం వ్యక్తం చేస్తూ ఈ క్లిష్ట సమయంలో వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని కోరారు. సుధాకర్ సోదరులను, కుటుంబాన్ని పరామర్శించి వారి మాతృమూర్తి మృతి పట్ల సంతాపం తెలిపారు. పరామర్శించిన వారిలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, ఎస్టీయూ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి ఆట సదయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు రూపిరెడ్డి సుధాకర్ రెడ్డి, హనుమకొండ జిల్లా అధ్యక్షులు కామగోని రాంబాబు, ప్రధాన కార్యదర్శి వేమునూరి రాంబాబు, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు దానం, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు సిరబోయిన కరుణాకర్, పంజాల రమేష్, జిల్లా నాయకులు యేషబోయిన శ్రీనివాస్, అయిప్సో జిల్లా నాయకులు డాక్టర్ రాజ్ సిద్దార్థ, నేదునూరి శ్రీహరి,పలువురు జర్నలిస్టులు తదితరులు పాల్గొని కుటుంబానికి సానుభూతి తెలియజేశారు.

# బీసీల మనోభావాలు దెబ్బతీసిన కాంగ్రెస్ ప్రభుత్వం.....

● బీజేపీ మండల నాయకులు బైకాని మహేందర్



**మల్లంపల్లి మండల ప్రతినిధి అక్టోబర్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** బీసీల మనోభావాలను దెబ్బతీసే దిశ లో ప్రభుత్వం పని చేస్తుందని బిజెపి మండల పార్టీ నాయకులు బైకాని మహేందర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... సరైన ప్రణాళిక లేక తెలియని విధానాలతో బీసీలకు రావలసిన 42% రిజర్వేషన్లను తుంగలో తొక్కరాని, బీసీలను కాంగ్రెస్ ప్రభుత్వం రిజర్వేషన్ల పేరుతో మోసం చేసిందని అన్నారు. న్యాయస్థానంలో నిలబడని జిఓ లతో ప్రజలను మభ్యపెట్టి బీసీ రిజర్వేషన్ల విషయంలో సుప్రీంకోర్టు స్టే ఇవ్వడం జరిగింది. ప్రజలలో కాంగ్రెస్ కు ఉన్న వ్యతిరేకతను ఎదుర్కోలేక ఎన్నికలను వాయిదా కోసం బీసీ రిజర్వేషన్లు అనే అంశాన్ని వాడుకోవడం జరిగినది. బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని బిజెపి మల్లంపల్లి మండల నాయకులు బైకాని మహేందర్ అన్నారు.

# వాజేడు పోలీస్‌స్టేషన్‌లో వార్షిక తనిఖీ








**వాజేడు అక్టోబర్ 13(పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా వాజేడు మండలంలోవాజేడు పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేయడం జరిగింది. ఎస్.పి శ్రీ శివమ్ ఉపాధ్యాయ్ మరియు ఐ.పీ.ఎస్ వార్షిక తనిఖీల్లో భాగంగా వాజేడు పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలోని సిబ్బంది హాజరు, టర్న్ అవుట్, డిసిప్లిన్, రికార్డుల నిర్వహణ, కేసుల దర్యాప్తు పురోగతి, ఆయుధాలు మరియు అమ్యూనిషన్ భద్రత, స్టేషన్ పరిశుభ్రత, ఫైల్స్ చెక్ చేయడం వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించారు.అదనపు ఎస్.పి పోలీస్ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ విధుల్లో నిబద్ధత, క్రమశిక్షణ మరియు ప్రజలతో మర్యాదపూర్వక వ్యవహారం అవసరమని సూచించారు. అలాగే పోలీసుస్టేషన్ పరిధిలో నేర నియంత్రణ చర్యలు, పహారా వ్యవస్థ, గస్తీ కార్యక్రమాలు, మరియు భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు.ఈ సందర్భంగా గౌరవ అదనపు ఎస్.పి మావోయిస్టుల కదలికలపై సమాచారం సేకరణ, ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్ బలోపేతం, మరియు గ్రామస్థాయిలో ప్రజలతో సమన్వయం పెంచాలని పోలీస్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.తనిఖీ సమయంలో వెంకటాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ ఎం. రమేశ్, వెంకటాపురం ఎస్ఐ కే.తిరుపతి సబ్ఇన్స్పెక్టర్ వాజేడు శ్రీ జె. సతీష్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# క్వారీ నిర్వాహకుల అధీనంలో 163వ నేషనల్ హైవే

● పార్కింగ్ అడ్డాగా మార్చడంతో భారీ గుంతలు,రేగిమాకు బ్రిడ్జి డ్యామేజ్..

● చూచి చూడనట్టు వ్యవరిస్తున్న ఎన్ఎచ్ ఇంజనీర్లు,అధికారులు...



**వాజేడు, అక్టోబర్ 13(పిసిడబ్ల్యూ న్యూస్):** 163 వ జాతీయ రహదారినీ టేకులగూడెం ఇసుక క్వారీ రేజింగ్ కాంట్రాక్టర్ లు లారీల నిలుపుదల చేయు పార్కింగ్ స్థలంగా ధర్జా నిలుపుదల చేస్తున్నారు.క్వారీల నిబంధనల ప్రకారం ఇసుక క్వారీలో లోడింగ్ కొరకు వచ్చు లారీలను ఎన్నిరోజులైన లోడింగ్ చేయు వరకు నిలుపుదల చేయుటకు పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయాలి.లారీలను నేషనల్ హైహే నిబంధనలకు విరుద్ధంగా క్వారీ నిర్వహకులు హైవే పైన ఇసుకను డంపింగ్ చేసి, లోడింగ్ చేస్తూ, లోడింగ్ కు వచ్చిన లారీలను ప్రతిరోజు జాతీయ రహదారిపైన నిలుపుదల చేస్తున్నారు.లారీ డ్రైవర్లు మద్యం మత్తులో లారీనీ వేగంగా నేషనల్ హైహే పై పార్కింగ్ కు తీసుకెళ్తుండడంతో రేగిమాకు బ్రిడ్జ్ కి తగలడంతో సైడ్ నిర్మించిన దిమ్మ పగిలిపోయింది. టేకులగూడెం ఇసుక క్వారీ రేజింగ్ కాంట్రాక్టర్లు జాతీయ రహదారినీ ధ్వంసం చేస్తున్న జాతీయ రహదారి ఇంజనిర్లు, అధికారులు చూచిడనట్లు వ్యవరిస్తున్నారు.జాతీయ రహదారినీ పరిరక్షించాల్సిన అధికారులు, ఇంజనీర్లు టేకులగూడెం క్వారీ దగ్గర జాతీయ రహదారిపై భారీ గుంతలు,పగుళ్ళు, రేగిమాకు బ్రిడ్జి డ్యామేజ్ అయినా చూచిచుడనట్లు ఉండడం వెనుక ఆంతర్యం ఏంటని వాజేడు మండల ప్రజలు చర్చించుకుటున్నారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



**దంతాలపల్లి అక్టోబర్13(పీసీడబ్ల్యూ న్యూస్):** గత రెండు రోజుల నుంచి కురుస్తున్న అకాల వర్షాల పట్ల సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎంపీ ఓ మహమ్మద్ అప్సర పాషా పేర్కొన్నారు సోమవారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడుతూ జిపి పరిధిలో ఉన్న పంచాయతీ కార్యదర్శులు పారిశుద్ధ్యం నీళ్ల నిలవకుండా పారిశుద్ధ్యం లోపించకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లోని రక్షిత మంచినీటి బావుల్లో కలుషితం నీటి కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిపి సేవకులు తప్పనిసరిగా గ్రామాలు పర్యటిస్తూ సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## పెద్ద ముప్పారం వద్ద పొంగిపొర్లుతున్న పాలేరు వాగు



**దంతాలపల్లి అక్టోబర్13(పీసీడబ్ల్యూ న్యూస్):**మండలంలోని పెద్ద ముప్పారం వద్ద పాలేరు వాగు గత రెండు రోజులను కురుస్తున్న వర్షాలకు పొంగిపొర్లుతుంది ఈ సందర్భంగా సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. పాలేరు వాగు సమీప రైతులు అప్రమత్తంగా ఉండి వ్యవసాయ పనులకు వెళ్లాలని రెవెన్యూ మండల పరిషత్ అధికారులు సూచిస్తున్నారు ఇటు పోలీసు అధికారులు సైతం వర్షం పట్లఅప్రమత్తంగా ఉండి బావులు దగ్గర వెళ్లాలని సూచిస్తున్నారు.

## ఘనంగా సిరికొండ జన్మదిన వేడుకలు





**గణపురం:అక్టోబర్13(పీసీడబ్ల్యూ న్యూస్):** మండలంలోని కర్కపల్లి గ్రామ లో మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ ప్రధాన ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదానా చారి జన్మదిన పురస్కరించుకొని సోమవారం సిరికొండ వీర అభిమాని మూల యాకయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. సీనియర్ నాయకులు పెంచాల రవీందర్, మల్లారెడ్డి, జట్టి కిరణ్ గ్రామ కమిటీ అధ్యక్షులు రాంనార్సిహ రావు, కిట్టయ్య, రఘు, రవి, రామ్, వెంకన్న, మహేష్, సత్యం, ఆనందం, ప్రవీణ్, అనిల్, శ్రవణ్ పాల్గొన్నారు.

## ప్రజావాణిలో కలెక్టర్‌కి వినతిపత్రం అందచేసిన చేనేత కార్మికులు



**యాదాద్రి అక్టోబర్13(పీసీడబ్ల్యూ న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి సందర్భంగా ఆలేరు పట్టణ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కి చేనేత కళాకారుల ఋణ మాఫీ,నేతన్న భరోసా పథకంపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది 9 సెప్టెంబర్ 2024 నా హైదరాబాద్ లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్లో ఐఐహెచ్టి ప్రారంభోత్సవంలో తెలంగాణ రాష్ట్రలో చేనేత కళాకారుల వ్యక్తిగత రుణాలు మాఫీ చేస్తానని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతన్నలకు హామీ ఇచ్చారు.నేటి వరకు కూడా ఏ ఒక్క చేనేత కళాకారుడుకి కూడా ఋణ మాఫీ కాలేదు.అలాగే నేతన్న భరోసా కింద సంవత్సరానికి చేనేత కళాకారునికి, 18000రూ, అనుబంధ కార్మికునికి 6000 రూ నేరుగా నేతన్న అకౌంట్లో జమ చేస్తాము అనే హామీ ఇవ్వడం జరిగింది.ఇంత వరకు అమలు కాలేదు.నేతన్న బీమా పాలసీ పెండిగ్ ఉన్న బీమలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి అని చేనేత కళాకారులు కోరారు. ఆలేరు పట్టణ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి మెరుగు శ్రీధర్, ఎలగందుల సిద్దులు,అందే రాములు,చింతకింది నర్సింములు,ఎలగందుల రామఋషి, ఎలగందుల శివ, ఎలగందుల నాగరాజు,చింతకింది భాస్కర్ పాల్గొన్నారు.

## కరీంనగర్ జిల్లా జమీయతె అహ్లె హదీస్ ఎన్నికలు విజయవంతంగా...2025



اڈھاک کمیٹی ضلعی جمعیت اہلِ حدیث کریم نگر تلنگانہ

**Adhoc Committee**

**Zilayee Jamiat Ahle Hadees, Karimnagar, Telangana**

Ref: JAK /............../ 2025 Date: 12/10/ 2025

**PRESS NOTE**

**District Jamiat Ahle Hadees, Karimnagar – Election Results**

The elections for **Zilayee (District) Jamiat Ahle Hadees, Karimnagar** are successfully conducted on **12th October, 2025** at **Markazi Masjid Ahle Hadees, Karimnagar** for a period of **five (5) years**. After enrolment of members of Ahle Hadees community in Karimnagar District, the representatives of all the Divisions participated in the **main election** of Zilayee (District) Jamiat Ahle Hadees, Karimnagar.

The main election was conducted under the **supervision** of:

- **Janab Hafiz Abdul Qayyum** (Vice President, Markaz Jamiat Ahle Hadees Hind)
- **Janab Saleh Mehdi** (Convenor, Adhoc Committee, Subai Jamiat Ahle Hadees, Telangana)
- **Janab Abdul Rasheed** (President, District Jamiat Ahle Hadees, Jagtial)
- **Janab Liaqath Ali** (Member, Adhoc Committee, Subai Jamiat Ahle Hadees, Telangana)

In the presidential election, **Mr. Mohammed Abdus Sami** secured **57 votes**, while the other contestant **Mr. Syed Yousuf Jani** secured 12 votes. Accordingly, **Mr. Mohammed Abdus Sami is declared elected as President.**

The following office-bearers are also elected unanimously:

- **General Secretary:** Mr. Shaik Javeed
- **Treasurer:** Mr. Mohammed Sadiq Ali

Additionally, the following members are **nominated**:

- **Vice Presidents:** Mr. Md. Chand Pasha & Mr. Shaik Nazeer Ahmed
- **Joint Secretaries:** Mr, Md. Akbar Pasha & Mr. Abdul Khaliq

The election process was conducted in a **transparent, fair, and peaceful manner** with the cooperation of all members.

**Issued by:**

**SHAIK SIRAJ AHMED**
**Convenor - Adhoc Committee ,**
**Zilayee Jamiat Ahle Hadees, Karimnagar**
**Mobile # 988 5358 786**

ADHOC COMMITTEE ZILAYEE JAMIAT AHLE HADEES KARIMNAGAR TELANGANA

Markazi Masjid Ahle Hadees, Shah Saheb Mohalla, Karimnagar - 505001, Telangana



**కరీంనగర్,అక్టోబర్13(పీసీడబ్ల్యూ న్యూస్):**అక్టోబర్ 12న కరీంనగర్ మార్కజీ మస్జిద్ అహ్లె హదీస్ ప్రాంగణంలో ఐదేళ్ల పదవీకాలానికి నిర్వహించబడ్డాయి. కరీంనగర్ జిల్లాలోని అహ్లె హదీస్ కమ్యూనిటీ సభ్యుల నమోదు అనంతరం, అన్ని డివిజన్‌ల ప్రతినిధులు ప్రధాన జిల్లా ఎన్నికల్లో పాల్గొన్నారు. ఈ ఎన్నికలు మార్కజ్ జమీయతె అహ్లె హదీస్ హింద్ ఉపాధ్యక్షుడు జనాబ్ హాఫీజ్ అబ్దుల్ ఖయ్యూం, సుబాయి జమీయతె అహ్లె హదీస్ తెలంగాణ అద్‌హాక్ కమిటీ కన్వీనర్ జనాబ్ సాలెహ్ మెహ్దీ, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు జనాబ్ అబ్దుల్ రషీద్, మరియు అద్‌హాక్ కమిటీ సభ్యుడు జనాబ్ లియాఖత్ అలీ పర్యవేక్షణలో నిర్వహించబడ్డాయి. అధ్యక్ష ఎన్నికల్లో మొహమ్మద్ అబ్దుస్ సామీ 57 ఓట్లు సాధించగా, సయ్యద్ యూసుఫ్ జానీ 12 ఓట్లు సాధించారు. అందువల్ల మొహమ్మద్ అబ్దుస్ సామీ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.జనరల్ సెక్రటరీగా షేక్ జావీద్, ఖజాంచీగా మొహమ్మద్ సాదిక్ అలీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదనంగా, ఉపాధ్యక్షులుగా ఎం.డి. చాంద్ పాషా మరియు షేక్ నజీర్ అహ్మద్, సంయుక్త కార్యదర్శులుగా ఎం.డి. అక్బర్ పాషా మరియు అబ్దుల్ ఖాలిక్ నియమితులయ్యారు. మొత్తం ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పాక్షికంగా, ప్రశాంత వాతావరణంలో సభ్యుల సహకారంతో విజయవంతంగా పూర్తయింది.

## పలు ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల భూమిపూజలో పాల్గొన్న సుడా చైర్మన్...

- ప్రతి కుటుంబానికి పక్కా ఇల్లు ఉండాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.
- అర్హత కలిగి మిగిలిపోయిన లబ్ది దారులకు కూడా ఇళ్లు మంజూరు చేస్తాం.
- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి.



**కరీంనగర్,అక్టోబర్13(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ నగర శివారు ప్రాంతాలు బొమ్మకల్,ముగ్దుంపూర్ మరియు కరీంనగర్ రూరల్ మండలం లోని చర్లభుత్కూర్,చామన్ పల్లి గ్రామాల్లో పలువురు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇళ్లకు భూమిపూజ కార్యక్రమాలలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు.అనంతరం నరేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తుందని ప్రతి కుటుంబానికి పక్కా ఇల్లు ఉండాలన్నదే రేవంత్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యమన్నారు.ఆనాడైన ఈనాడైన ఇందిరమ్మ రాజ్యంలోనే ఇళ్లు కట్టించడం జరుగుతుందని మిగితా ప్రభుత్వాలు మాటల వరకే పరిమితం అయ్యాయని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.అర్హులై ఉండి ఇళ్లు మంజూరు కాక మిగిలిపోయిన ప్రతి ఒక్కరికి రాబోయే రోజుల్లో తప్పకుండా మంజూరు చేస్తామని నరేందర్ రెడ్డి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమం లో బ్లాక్ అధ్యక్షులు సాయిని తిరుపతి, మండల్ అధ్యక్షులు కామరెడ్డి రాంరెడ్డి, pacs వైస్ చైర్మన్ బీరం ఆంజనేయులు,మీసాల సాయిలు,గంగయ్య,నరసయ్, కూర నరేష్ రెడ్డి,బుర్ర నారాయణ,రంగయ్య,జగ్గాని కనకయ్య,శంకరయ్య,బుర్ర గంగయ్య,రామస్వామి, దామోదర్ రెడ్డి, దిలీప్ రెడ్డి, బుసా సాయి,రాము, సుదర్శన్,బుర్ర హరీష్, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ వెంకటకృష్ణ మృతి బాధాకరం

- వెంకటకృష్ణ పార్థీవదేహం వద్ద నివాళులర్పించిన జర్నలిస్టుల బృందం
- మంచి మిత్రుని కోల్పోయాం
- టియుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ



**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్) :** స్కై లైన్ దినపత్రిక ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్, టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) ఖమ్మం నగర ఉపాధ్యక్షులు వి. వెంకట కృష్ణారావు (50) గుండెపోటుతో మృతి చెందడం చాలా బాధాకరం, నవ్వుతూ పలకరించే మంచి మిత్రుని కోల్పోయామని టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా అధ్యక్షకార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వెంకటకృష్ణ కు ఆదివారం రాత్రి తీవ్రమైన గుండెనొప్పి రావడంతో చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. వెంకటకృష్ణ మృతి వార్త సమాచారం తెలుసుకున్న తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) బృందం సోమవారం శ్రీనగర్ కాలనీలోని మృతుని నివాసానికి వెళ్లి వెంకటకృష్ణ పార్థీవదేహంపై పుష్పగుచ్చాలు ఉంచి నివాళులు అర్పించారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం జరిగిన అనేక కార్యక్రమాలలో వెంకటకృష్ణ ముందుండి జర్నలిస్టుల శ్రేయస్సు కోసం చురుకుగ పనిచేసిన వ్యక్తి అని, ప్రతి ఒక్కరితో కలివిడిగా ఉంటూ మంచి పేరును సంపాదించుకున్నారని అన్నారు. నిబద్ధత కలిగిన జర్నలిస్టుగా గుర్తింపు పొందిన వెంకటకృష్ణ భౌతికంగా మన మధ్య లేకపోయినప్పటికీ మనతో తిరిగిన ఆయన జ్ఞాపకాలు మన హృదయాల్లో చిరస్మరణీయంగా ఉండిపోయాయన్నారు. మన మధ్య లేకపోవడమే బాధాకరమన్నారు. ఇది మన యూనియన్ బలోపేతానికి ఆటంకం అన్నారు. వెంకటకృష్ణ పవిత్రాత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. జర్నలిస్ట్ వెంకటకృష్ణ పార్థీవదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, సీనియర్ జర్నలిస్టు రామిశెట్టి విజేత, ఉపాధ్యక్షులు వనం నాగయ్య, మందుల ఉపేందర్, టీఎస్ చక్రవర్తి, 6టీవీ స్టాఫ్ రిపోర్టర్ కె. హరీష్ , ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమంద జగదీష్, నగర ప్రధాన కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు, సంతోష్, నాయకులు కాపర్తి నరేందర్, పానకాలరావు, ప్రభాకర్ రెడ్డి, సాయి, మురళి, నరసింహారావు, కూరపాటి నరేష్, సాక్షి హుస్సేన్, కళ్యాణ్, ఐకాన్ న్యూస్ లక్ష్మణ్, తోట గణేష్, సికె న్యూస్ ఉపేందర్, ఐజెయు నాయకులు నామ పురుషోత్తం, శీలం శ్రీనివాస్, మేడి రమేష్, నరసయ్య, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ , నగర కాంగ్రెస్ అధ్యక్ష పదవులు ఆశిస్తూ దరఖాస్తులు సమర్పించిన కాంగ్రెస్ నేతలు







**కరీంనగర్,అక్టోబర్13(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ మరియు నగర కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఆశిస్తున్న ఆశవహుల నుండి నేడు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో దరఖాస్తులను స్వీకరించడం జరిగింది.ఈ మేరకు జిల్లా కాంగ్రెస్ కార్యాలయ కార్యదర్శులు నాత శ్రీనివాస్, దొంతి గోపి లకు ఆశావహులు దరఖాస్తులను నేరుగా అందజేయడం జరిగింది. జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఆశిస్తూ 32 మంది దరఖాస్తు చేసుకోగా, నగర కాంగ్రెస్ అధ్యక్ష పదవి కోరుతూ 22 మంది దరఖాస్తు చేసుకున్నారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి కోసం దరఖాస్తు సమర్పించిన వారిలో వెలిచాల రాజేందర్ రావు, వైద్యుల అంజన్ కుమార్, కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, ఆరెపల్లి మోహన్, పత్తి కృష్ణారెడ్డి, శ్రీమతి కర్ర సత్య ప్రసన్నా రెడ్డి, కాశి పాక రాజేష్, సత్తు మల్లేశం, బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, ఆకారపు భాస్కర్ రెడ్డి, ఉట్కూరి నరేందర్ రెడ్డి, బత్తిని శ్రీనివాస్ గౌడ్,నెల్లి నరేష్ మహమ్మద్ తాజుద్దీన్, మాచర్ల ప్రసాద్, దాసరి భూమయ్య,తిప్పారపు సంపత్, మహమ్మద్ ఖాలీముద్దీన్, మ్యాకల రవీందర్, సయ్యద్ జమాలుద్దీన్,మూల జైపాల్ పులి ఆంజనేయులు గౌడ్, మహమ్మద్ అబ్దుల్ సలాం, ఎస్.కె సిరాజ్ హుస్సేన్, శ్రీపురం నాగప్రసాద్, పడాల రాహుల్, దీకొండ శేఖర్, రుద్ర సంతోష్, ప్యాట రమేష్, గూడెపు సారంగపాణి, చర్ల పద్మ ఉన్నారు. నగర కాంగ్రెస్ అధ్యక్ష పదవి కోరుతూ దరఖాస్తు చేసిన వారిలో బానోతు శ్రావణి నాయక్ ముల్కల ప్రవీణ్ షబానా మహమ్మద్, కొరివి అరుణ్ కుమార్, మహమ్మద్ తాజుద్దీన్, మాచర్ల ప్రసాద్ సయ్యద్ ముజీబ్ హుస్సేన్ కంకణాల అనిల్ కుమార్ సర్దార్ ధన సింగ్ మహమ్మద్ అబ్దుల్ సలాం అస్తపురం రమేష్ ఎస్.కె సిరాజ్ హుస్సేన్ మహమ్మద్ జమాలు ద్దీన్ అబ్దుల్ రెహమాన్ బోనాల శ్రీనివాస్ కొట్టే ప్రభాకర్ దీకొండ శేఖర్ గడ్డం శ్రీనివాస్ వీర దేవేందర్ పటేల్ వైద్యులు అంజన్ కుమార్ మహమ్మద్ ఇంతియాజ్ అలీ ఉన్నారు. స్వీకరించిన దరఖాస్తులను జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సమక్షంలో ఏఐసిసి టిపిసిసి పరిశీలకులకు అందజేయడం జరుగుతుందని జిల్లా కాంగ్రెస్ కార్యాలయ కార్యదర్శులు తెలిపినారు.

## బిజెపిలోకి న్యూరో సర్జన్ డాక్టర్ కె. మారుతి గౌడ్

- బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి ఆధ్వర్యంలో చేరిక
- పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్ర రావు





**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్) :** భారతీయ జనతా పార్టీ (బిజెపి) తెలంగాణ రాష్ట్రంలో తన బలాన్ని మరింత పెంచుకునే దిశగా అడుగులు వేస్తోంది. దీనిలో భాగంగా బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాకు చెందిన ప్రముఖ వైద్యులు, న్యూరో సర్జన్ డాక్టర్ కె. మారుతి గౌడ్ సోమవారం అధికారికంగా బిజెపి పార్టీలో చేరారు. హైదరాబాద్ నాంపల్లిలోని రాష్ట్ర బిజెపి కార్యాలయం నందు జరిగిన ఈ ముఖ్య కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు డాక్టర్ మారుతి గౌడ్‌కు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. వీరితోపాటు మరో 50 మందిని కూడా పార్టీలోకి ఆహ్వానించి బిజెపి కండువా కప్పారు. ఖమ్మం నుంచి వచ్చిన డాక్టర్ మారుతి గౌడ్ చేరిక పార్టీకి, ముఖ్యంగా ఖమ్మం జిల్లాలో, మరింత బలాన్ని చేకూరుస్తుందని రాష్ట్ర అధ్యక్షులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. వైద్యరంగంలో ఆయనకున్న అనుభవం, ప్రజా సంబంధాలు పార్టీ బలోపేతానికి దోహదపడతాయన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మారుతి గౌడ్ మాట్లాడుతూ.. బిజెపి సిద్ధాంతాలు, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం నచ్చడం వల్లే తాను పార్టీలో చేరినట్లు తెలిపారు. తన వృత్తిపరమైన అనుభవంతోపాటు, ప్రజలకు సేవ చేసేందుకు రాజకీయాలను వేదికగా చేసుకుంటానని, పార్టీ బలోపేతానికి తన వంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కోశాధికారి వాసుదేవరావు, సన్నే ఉదయ్ ప్రతాప్, నంబూరి రామలింగేశ్వరరావు, మందడపు సుబ్బారావు, ఆకుల నాగేశ్వరావు, బోయినపల్లి సురేష్, కొండా గోపి, ఖమ్మం టూ టౌన్ ప్రధాన కార్యదర్శి రుద్రగాని మాధవ్ గౌడ్, గోపి తదితరులు పాల్గొన్నారు.

# సిపిఆర్ ఒక లైఫ్ స్కిల్

- సిపిఆర్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి
- జిల్లా అధికారులకు నిర్వహించిన సిపిఆర్ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్






**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్) :** సిపిఆర్ ఒక లైఫ్ స్కిల్ అని, సిపిఆర్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా అధికారులకు సోమవారం నిర్వహించిన సిపిఆర్ అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ... సమాజంలో ఇటీవల కాలంలో హర్ట్ ఎటాక్ వల్ల చాలా మంది మరణిస్తున్నారని, హర్ట్ ఎటాక్ వచ్చిన వెంటనే సిపిఆర్ చేయడం వల్ల మనిషి ప్రాణాలు కాపాడేందుకు ఆస్కారం ఉంటుందని అన్నారు. సిపిఆర్ చేసేందుకు వైద్య రంగంలో ఎటువంటి అనుభవం అవసరం లేదని, సాధారణ మనుషులు కూడా సిపిఆర్ చేసి ప్రాణాలు కాపాడవచ్చని అన్నారు. ప్రతి ఒక్కరూ సిపిఆర్ ప్రక్రియపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. గోల్డెన్ అవర్ లో సిపిఆర్ చేయడం వల్ల ప్రాణాలు కాపాడ గలుగుతామని అన్నారు. మనిషి ఎప్పుడైనా స్పృహ కోల్పోతే వెంటనే సిపిఆర్ చేయాలని కలెక్టర్ సూచించారు. సిపిఆర్ ఒక లైఫ్ స్కిల్ అని, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తెలుసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ. ఏ. పద్మశ్రీ, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ బి. కళావతి బాయి, డిసిహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ చందూ నాయక్, ప్రోగ్రాం అధికారి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నాయిని రాజేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు



**పరకాల, అక్టోబర్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సంఘటన్ సృజన్ అభియాన్ పేరిట జరిగిన కార్యక్రమంలో పాల్గొని, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోయ్యడ శ్రీనివాస్, సమన్వయ కమిటీ సభ్యులు మడికొండ సంపత్ కుమార్, పోరండ్ల సంతోష్, టీపీసీసీ SC సెల్ రాష్ట్ర కమిటీ వైస్-ఛైర్మెన్ డాక్టర్. మడికొండ శ్రీను, నాయకులు బొచ్చు భాస్కర్, ధార్న వేణు, గడ్డం శివ తదితరులు. ఉన్నారు.

# ఉపాధి హామీ సిబ్బందితో రివ్యూ మీటింగ్ తీసుకున్న డిఆర్డీఓ నాగిరెడ్డి



**యాదాద్రి అక్టోబర్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండల కేంద్రంలో సోమవారం రోజున ఉపాధి హామీ పథకం సిబ్బందితో యాదాద్రి భువనగిరి జిల్లా డిఆర్డీఓ నాగిరెడ్డి ఉపాధి హామీ పనులకు సంబంధించి రివ్యూ మీటింగ్ తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రాములు నాయక్, ఉపాధి హామీ ఏపీఓ రమేష్, ఈసీ శ్రీనివాస్, టీఏలు మల్లేష్, శ్రీశైలం, యాదిరెడ్డి, నిర్మల, కంప్యూటర్ ఆపరేటర్లు శ్రావణ్ కుమార్, మజీద్ పాల్గొన్నారు.

# పరాకాష్టకు చేరిన బెస్ట్ అవైలబుల్ విద్య


- విద్యార్థులకు శాపంగా మారిన రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలు
- తీవ్ర ఆందోళనలో విద్యార్థుల తల్లిదండ్రులు
- రియంబర్స్మెంట్ చెల్లించకపోతే మంత్రులు క్యాంప్ కార్యాలయాలను ముట్టడిస్తాం
- విలేకరుల సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ




**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్) :** బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ విద్యార్థులకు బకాయిలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం దళిత, గిరిజన విద్యార్థుల పట్ల కపట ప్రేమను కనబరుస్తుందని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ అన్నారు. ఖమ్మం గిరిప్రసాద్ భవన్ లో ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇటికాల రామకృష్ణ మాట్లాడుతూ... ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఏడు పాఠశాలలు నమోదు చేసుకోగా విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ సంబంధించి సుమారుగా 9.41 కోట్లు బకాయిలు ఉండడంతో యాజమాన్యాలు విద్యార్థులకు వసతి సౌకర్యాలు, ఉపాధ్యాయుల జీతాలు చెల్లింపులో ఇబ్బందులు పడుతున్నాయని, దీనివలన పాఠశాలల నిర్వహణ భారంగా మారిందని బకాయలు చెల్లించాకే విద్యార్థులను పాఠశాలలకు అనుమతిస్తామని యాజమాన్యాలు ప్రకటిస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. గత 35 సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ పేద విద్యార్థులకు బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీం ద్వారా నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నదన్నారు. కానీ గత మూడు సంవత్సరాలుగా ప్రభుత్వం విద్యార్థులకు అందించాల్సిన రీయంబర్స్మెంట్ బకాయిలను చెల్లించకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా ఆయా పాఠశాలలు మూసివేతకు సిద్ధపడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సుమారుగా రాష్ట్రవ్యాప్తంగా 200 బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ఉన్నాయని, ఆ పాఠశాలలో సోషల్ వెల్ఫేర్ విద్యార్థులు ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు 23 వేల మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారన్నారు. ట్రైబల్ వెల్ఫేర్ విద్యార్థు లు మూడవ తరగతి నుండి పదవ తరగతి వరకు 7 వేల మంది విద్యార్థుల విద్యను అభ్యసిస్తుంటే కనీసం రాష్ట్ర ప్రభుత్వం 2023-24, 25-26, విద్యా సంవత్సరం గాను సుమారుగా 180 కోట్లు బకాయిలుఉన్నాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పేద విద్యార్థులు బెస్ట్ అవైలబుల్ ద్వారా ప్రతి ఏటా 3,500 మంది పేద విద్యార్థులకు విద్యను అందిస్తున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న రియంబర్స్మెంట్ని తక్షణమే విడుదల చేయకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మంత్రులు క్యాంప్ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్, జిల్లా సహాయ కార్యదర్శులు షేక్ నాగులమీరా, శివ, మనోజ్, గోపి, సాయి, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# వాకింగ్ ట్రాక్ కా డంపింగ్ యార్డ్ అడ్డానా: కొండ్రోన్ పల్లి గిరిబాబు

- రామంతపూర్ చిన్న చెరువును సుందరీకరణ చేపట్టండి
- రాత్రులు గంజాయి అడ్డగా మారిన రామంతపూర్ చిన్న చెరువు
- పోలీస్ పికట్టింగ్ ఏర్పాటు చేయాలి





**రామంతపూర్ అక్టోబర్ 13(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెరువుల పరిరక్షణకై హైడ్రా అనే సంస్థను ఏర్పాటు చేసి చెరువులను కాపాడుతూ ఇటీవల అంబర్ పేట నియోజకవర్గం లోని కబ్జాకు గురైన బతుకమ్మ కుంటను సుందరీకరించి చెరువుల్లో బతుకమ్మ సంబరాలు చేసుకోవడం హర్షనీయం అని ఉప్పల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోండ్రోన్ పల్లి గిరిబాబు అన్నారు. రామంతపూర్ చిన్న చెరువు గతంలో చాలా వైభవంగా ఉండేది అని యాదవ సోదరులు ఆ చెరువులో వారి బర్లని తీసుకెళ్లడం వాటిని శుభ్రంగా కడుక్కునేవాళ్ళు, బతుకమ్మ పండగ వచ్చినప్పుడు యావత్ రామంతపూర్ ప్రజలు అక్కడికి వెళ్లి బతుకమ్మను వదిలేవారు కానీ గత కొన్ని రోజులుగా రామంతపూర్ చిన్న చెరువు గంజాయి మరియు మత్తు పదార్థాలు సేవించే యువతకు అడ్డంగా మారిందని, చెరువులో గుర్రపు డెక్క నిండుగా పేరుకపోవడం, గతంలో చిన్న చెరువు సుందరీకరణ పేరుతో వాకింగ్ ట్రాక్ నిర్మించారు.వాకింగ్ ట్రాక్ కాస్త డంపింగ్ ట్రాక్ అయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు.రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ చెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్క నీ త్వరగా తొలగించాలని అలాగే వాకింగ్ ట్రాక్ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్, ఉప్పల్ మున్సిపల్ కమిషనర్ రామంతపూర్ పెద్ద చెరువు చిన్న చెరువును సుందరకరించి వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని మురికినీరు చెరువులోకి రాకుండా చర్యలు తీసుకోవాలని, అధికారులు వెంటనే రామంతపూర్ చెరువులను అభివృద్ధి చేయాలని ఈ సందర్భంగా గిరిబాబు తెలిపారు.

# ఉపాధి హామీ పథకం పనులపై సామాజిక తనిఖీ



**చిట్యాల అక్టోబర్ 13(పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండలంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులపై నిర్వహించిన సామాజిక తనిఖీలలో భాగంగా చల్లగారిగ, పంగిడిపల్లి, వరి కోల్ పల్లి, వెంచరామి, తిరుమలాపూర్, గోపాల్పూర్ గ్రామాలలో జరిగినటువంటి గ్రామీణ ఉపాధి హామీ పథకం మరియు పంచాయతీరాజ్ శాఖ అటవీశాఖ ద్వారా పనులపై సామాజిక తనిఖీలు చేపట్టిన వివరాలను గ్రామపంచాయతీ ఆఫీస్ యందు గ్రామ సభలు నిర్వహించి సమస్యలు పరిష్కరించుకోవడం జరిగింది ఇట్టి గ్రామసభలలో గ్రామంలో జరిగినటువంటి బినామీ కూలీల పేర్లతో మాస్టర్లు రాయడం జరిగింది అని పనులు చేయకుండానే చేసినట్లుగా రికార్డులు చూపించి ఉపాధి హామీ నిధుల దుర్యోగానికి పాల్పడినట్లు ఆయా గ్రామాలకు కేటాయించిన డిఆర్పీలు వెల్లడించారు వారు తెలిపిన వివరాల ప్రకారం చిట్యాల మండలంలోని తిరుమలాపూర్ గ్రామంలో కూలీలు 23,80,001/- రూపాయలు మెటీరియల్ పనులు 24358/- రూ. మొత్తం 24,04,359/-రూ. 13 పనులపై ఖర్చు చేయగా ఇందులో కూలీల వేతనంలో తక్కువ మాస్టర్ చూపించడం ద్వారా 1932/-రూ. ఎక్కువ మాస్టర్ చూపించడం ద్వారా 2592/-రూ. గ్రామంలోని పెద్ద చెరువులో పూడిక పనులలో వర్క్ ఐడి నెంబర్ 79918 లో కూలీలు చేసిన పనుల కొలతలు తక్కువగా ఉండగా కానీ అధికారులు మాత్రం144 క్యూబిక్ మీటర్స్ పనిని ఎక్కువగా కొలతలు చూపించి రికార్డు చేసుకొని 25586/-రూ. అదనంగా తీసుకొని ఉపాధి హామీ నిధుల దుర్వినియోగానికిక పాల్పడ్డారని అలాగే గ్రామంలోని చనుమల్ల మొగిలి జన్నే రాజయ్య నాగిరెడ్డి ఆదిరెడ్డి కూలీల పేర్లతో బినామీ మాస్టర్లు వేసి 5054/-రూ. ఉపాధి హామీ నిధులు కాజే సినారని డిఆర్పి రాజు వెల్లడించగా ఇంకా గ్రామంలో చాలామంది కూలీలు బినామీ మాస్టర్లు వేసుకొని ఉపాధి హామీ నిధులు కాజేశారని వారిని సైతం బయటకు తీయాలని పలువురు కూలీలు గ్రామ సభలో ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా మండలంలోని చల్లగరిగ గ్రామంలో 27,64740/-రూ. పనులు చేయగా పంగిడి పల్లి గ్రామంలో ఉపాధి హామీ పనులపై 2193627/-రూ. వరికోల్ పల్లిలో 1116928/-రూ. వెంచరామి లో 8, 01159/-రూ. ఖర్చు చేయగా 500/-రూ. బినామీ మస్టర్ ద్వారా నిధులు తీసుకున్నాడని గోపాల్పూర్ లో 34,20,307/-రూ ఖర్చులు చేయగా ఉపాధి హామీ నిధులను ప్రతి గ్రామంలో బినామీ మస్టర్లు కూలీలు వేసుకుని ఉపాధి హామీ మే ట్ల తో కుమ్మక్కై నిధుల దుర్వినియోగానికి పాల్పడినారని బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల కూలీలు గ్రామస్తులు గ్రామసభలో ఆవేదన వ్యక్తం చేసినారు ఈ గ్రామ సభ లలో గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్స్ ఏపీవో అబ్దుల్ అలీమ్ టి ఏ లు అపర్ణ పంచాయతీ కార్యదర్శులు సామాజికతని డిఆర్పీలు ఫీల్డ్ అసిస్టెంట్లు సీనియర్ మే ట్లు గ్రామ కూలీలు ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# పేదల నివాస స్థలాల జోలికొస్తే సహించేదిలేదు

- సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి దండి సురేష్










**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్) :** నిరుపేద బుడగ జంగాలు నివాస స్థలాలు దేవునిగుడి నిర్మాణం పేరుతో ప్రభుత్వం ఖాళీ చేయమనడం సరైంది కాదని, పేదల నివాస స్థలాల జోలికొస్తే సహించేదిలేదని సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి దండి సురేష్ అన్నారు. సోమవారం సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్ ఆధ్వర్యంలో ఖమ్మం నగర పాలక సంస్థ 15వ డివిజన్ అల్లీపూరం కొత్తగూడెం డివిజన్ ప్రాంతంలో బుడగ జంగాలు నివాస ప్రాంతంలో సిపిఐ బృందం జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, నగర కార్యదర్శి షేక్ జానిమియా, కొత్తగూడెం డివిజన్ శాఖ కార్యదర్శి జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అల్లీపూరం కొత్తగూడెం 15వ డివిజన్ పరిధిలో దంసలాపురం రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 408లో అనేక సంవత్సరాల నుండి బుడగ జంగాలు నివాస స్థలాలు కొనుగోలు చేసి నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్నారని అన్నారు. 15వ డివిజన్ ప్రాంతంలో ప్రభుత్వం తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం నిర్మాణం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా కలెక్టర్ 15వ డివిజన్ పరిధిలో దేవాలయం నిర్మాణానికి అనుకూలంగా ఉందని తెలుపుతూ ఆ ప్రాంతంలో నిరుపేద బుడగ జంగాలు నివాస స్థలాలు ఖాళీ చేయాలనడంపై సిపిఐ పార్టీ స్పందిస్తూ సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వం దేవస్థానం నిర్మాణం కోసం పేదలను ఇండ్లు ఖాళీ చేయమంటే ఒప్పుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు, సిపిఐ కొత్తగూడెం శాఖ కార్యవర్గ సభ్యులు రాపోలు కొండలు, మేడ చిన్ని, ఆలకొండ శ్రీను, రాపోలు సారయ్య, గండికోట బిక్షం, పల్లపు నాగయ్య, 15వ డివిజన్ కొత్తగూడెం ప్రాంత రైతులు గౌని గోవర్ధన్, బిర్ల రవి, గద్దల రాంబాబు, గొర్రెముచ్చు రాంబాబు, పిల్లిమల్ల రాము, నివాస స్థలాల భాదితులు నిడిగుండ వెంకన్న, పస్తం శ్రీను, బోడపాటి కృష్ణ, రేపల్లి గోపి, రేపల్లి అంకారావు, నిడికొండ లక్ష్మి, కొండపల్లి లక్ష్మి, గంధం యాకమ్మ, కళ్యాణి అంజమ్మ, కొండపల్లి నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ జిల్లా, నగర అధ్యక్ష పదవుల కోసం దరఖాస్తు ఫారాల సమర్పణ...


ALL INDIA CONGRESS COMMITTEE
Application form for President, District Congress Committee
Personal Information:
State TELANGANA District KARIMNAGAR
Full Name MOHAMMED TAJUDDIN DOB/Age 15-03-1976, 50yrs
Father/Husband/Mother's Name MOHD. KARIMUDDIN
Caste Muslim Sub Caste BC-B. Shaik.
Marital Status Married Gender Male
Education Qualification Intermediate Occupation Full time work congress Party
Address 9-4-95, Srinagar Colony KARIMNAGAR
Booth No. 339 Block Assembly KARIMNAGAR
Mobile NO. 9849174665 WhatsApp 9849174665
Organisational and Electoral background:
Since when are you in Congress? (Year) 1992
First position in the party NSUI Dist Secretary Year 1992
Current Position Dist Minority Cell Chairman Since 2018 to Till Now.
Other positions held in between-
Post 1. NSUI Dist Secretary Since When 1992 Till When 1997
Post 2. NSUI Dist Secretary Since When 1997 Till When 2000
Post 3. NSUI Dist Vice Chairman Since When 2000 Till When 2004
Post 4. Youth cong Secretary Since When 2004 Till When 2008
5. Dist cong Secretary 2008 — 2018


Share the details of criminal cases registered against you:
1. Case details In a period of TRS govt approximately 5 to 6 Cases. Resolved / Pending
2. Case details pending cases 1. Flexi issue 2. 12% [illegible] 3. M.L.A Gangula Kamalakar [illegible] Road land issues. Resolved / Pending
(If there are more cases, please attach details)
Why you wish to become President of District Congress Committee? (Give your Reason / Vision)
1. party development of congress and implementing of schemes to poor people.
2. Doing social Service to the poor people of the Below poverty line
Why should the party appoint you as DCC President? (Explain your strength with respect to your claim for the post of DCC President).
1. I have 80% percentage of strength from the District people and good faith by helping the poor people.
2. I have lot of respect to Congress party from 1992.
Date 13/10/2025 (Signature)
Optional-Please attach your detailed Biodata or any other additional information that you wish to share.

**కరీంనగర్ టౌన్ అక్టోబర్ 13(పిసి డబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా మరియు నగర అధ్యక్ష పదవుల కోసం దరఖాస్తు ఫారాలను ఇవ్వడం జరిగింది, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు నాత శ్రీనివాస్ గోపి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం భాద్యులకు జిల్లా కాంగ్రెస్ మైనారిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ కలిమోద్దీన్, సిటీ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎండీ చాంద్ లు మహమ్మద్ తాజోద్దీన్ తరపున ఇవ్వడం జరిగింది, నేను కరీంనగర్ లొ లేను జూబ్లీహిల్స్ ఎలక్షన్స్ నిమిత్తం తెలంగాణా కాంగ్రెస్ మైనారిటీ డిపార్ట్మెంట్ ఇంచార్జ్ హైదరాబాద్ గచ్చిబౌలిలొ ఒక హొటల్ లొ మీటింగ్ పెట్టినారు, అందుకే నేను కరీంనగర్ లో లేని కారణంగా వీరు ఇచ్చినారు గత 32 సంవత్సరాలనుండి నుండి కాంగ్రెస్ పార్టీ కోసం ఫుల్ టైం వర్కర్ గా పార్టీనె నమ్ముకొని పార్టీ లు మారకుండా తెలుగుదేశం తెరాస ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాడుతు దాదాపు 8 పోలీస్ కేసులు పెట్టి కోర్టులొ నడుస్తున్న 5 కేసులు కొట్టివేయబడ్డాయి 3 కేసులు పెండింగ్ లొ ఉన్నాయి, అయినా భయపడకుండా కన్నా తల్లి అయినటువంటీ పార్టీకి ద్రోహం చేయకుండా నిరంతరం పార్టీ కోసం పని చేస్తున్న నాకు జిల్లా లేక నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవులు ఇవ్వాలని తొలిసారిగా కోరడం జరిగింది, కరీంనగర్ జిల్లా చరిత్రలొ ఒక ముస్లింకు కూడ జిల్లా నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవులు ఇవ్వలేదు, రికార్డు ఎందుకంటే 35% శాతం ఓట్లు ఉన్న నగరంలొ కానీ అసెంబ్లీలొ కానీ మెజారిటీ ఉన్నాము, అందుకే కాంగ్రెస్ పార్టీ కుటుంబ పెద్దల ఆశీర్వాదం ఆశిస్తులు తమ వెంట వుంటాయని మహమ్మద్ తాజోద్దీన్ చైర్మన్ జిల్లా కాంగ్రెస్ మైనారిటీ డిపార్ట్మెంట్ కరీంనగర్ తెలిపారు.

# టెక్నాలజీకి అనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేసేలా ఏటిసి ఏర్పాటు












**• రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావు • ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో 4 ఏ.టి.సి సెంటర్లు ఏర్పాటు • ఖమ్మం అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్‌ను ప్రారంభించిన మంత్రి తుమ్మల**

**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్) :** రాబోయే టెక్నాలజీకి అనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేసేలా ఏ.టి.సి ని ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.మంత్రివర్యులు, సోమవారం ఖమ్మం నగరంలోని ప్రభుత్వ ఐటిఐ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన 'అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్' ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ... నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు దక్కాలంటే రొటీన్ గా ఉన్న ఐటిఐ కోర్సులు కాకుండా ప్రస్తుత పరిశ్రమల అవసరాల ప్రకారం నైపుణ్య కోర్సులను డిజైన్ చేయించి ఆధునిక సాంకేతిక కేంద్రాల ద్వారా అందించడం జరుగుతుందని అన్నారు. రాబోయే 5 నుంచి 10 సంవత్సరాల వరకు ప్రపంచీకరణలో జరిగే మార్పులకు అనుగుణంగా ఏటీసీ కోర్సులు డిజైన్ చేయడం జరిగిందని అన్నారు. ప్రపంచంలో మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా మన యువతను సిద్ధం చేయాల్సిన అవసరం ఉందని మంత్రి తెలిపారు. ఆధునిక సాంకేతిక కేంద్రంలో అందించే కోర్సులను పూర్తి చేసే ముందే విద్యార్థులకు ఉపాధి అవకాశాలు లభించేలా టాటా సంస్థతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని అన్నారు. నిర్వీర్యమైన ఐటిఐలను యువత కు ఉపయోగపడే విధంగా ప్రస్తుత టెక్నాలజీకి అనుగుణంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం తీర్చిదిద్దిందని అన్నారు. యువతకు ప్రపంచంలో ఎక్కడైనా బ్రతికే శక్తి సామర్థ్యాలు అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్కిల్ డెవలప్మెంట్ కు ప్రాధాన్యత కల్పించారని అన్నారు. ప్రస్తుతం ఏసీ లకు చాలా డిమాండ్ ఉందని అన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల వైపు ప్రపంచం చూస్తుందని, దానికి సంబంధించిన మెకానిక్స్ లో మనం నిష్ణాతులం కావాలని మంత్రి అన్నారు. రాబోయే సాంకేతికతకు మన యువతను సిద్ధం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. యువత ఉపాధి కోసం చూడకుండా నైపుణ్యం సంపాదిస్తే పరిశ్రమలు మన వెంట వచ్చి మంచి వేతనాలు అందించి ఉపాధి కల్పిస్తారని మంత్రి తెలిపారు. ప్రస్తుత ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు డిమాండ్ తగ్గిపోయిందని, అక్కడ ప్రాక్టికల్స్ పరిజ్ఞానం తక్కువగా ఉండటం, కోర్సులు అప్ డేట్ కాకపోవడం వల్ల బీటెక్ చదివినా కూడా ప్రస్తుత పరిశ్రమల అవసరాలకు సరిపోవడం లేదని మంత్రి తెలిపారు. నిరుద్యోగ యువతకు మంచి నైపుణ్యాలు అందించాలని లక్ష్యంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో ఖమ్మం, మణుగూరు, భద్రాచలం, కొత్తగూడెం ప్రాంతాలలో 4 ఏ.టి.సి. లను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో ఉన్న పరిశ్రమలకు అవసరమైన ఉపాధి ట్రైనింగ్ శిక్షణ విద్యార్థులకు అందించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ఏటీసీ కేంద్రంలో ఉన్న కోర్సుల ద్వారా ప్రపంచంలో ఎటువంటి అవకాశాలు అందుబాటులో ఉంటాయో విద్యార్థులకు వివరించేలా డిస్ ప్లే బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. ఇంజనీరింగ్ కోర్సుల కన్నా మెరుగైన నైపుణ్య కోర్సులు ఏటిసిలో అందుబాటులో ఉన్నాయని, వీటిని విద్యార్థులు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ... అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను నేడు ప్రారంభం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని, భవిష్యత్తు పరిశ్రమల డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని ఏ.టి.సి. కోర్సులను ప్రభుత్వం డిజైన్ చేసిందని అన్నారు. రంగారెడ్డి జిల్లాలో ఫాక్స్ కాన్ ఇయిర్ పాడ్స్ ఉత్పత్తి పరిశ్రమ ఉందని, మన ఏ.టీ.సి. లో రోబోటిక్స్ పూర్తిచేసే విద్యార్థులకు అటువంటి పరిశ్రమలో మంచి ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. ప్రభుత్వం పెద్ద ఎత్తున ఎలక్ట్రికల్ వాహనాలను ప్రోత్సహిస్తుందని, దాని నిర్వహణ, మరమ్మత్తుల కొరకు ప్రత్యేక కోర్స్ అందిస్తున్నామని తెలిపారు. ఏటీసి లో అందించే కోర్సులలో విద్యార్థులు నిష్ణాతులుగా తయారు కావాలని, మన దగ్గర సర్టిఫికెట్ ఉంటే ఉద్యోగాలు రావని నిజంగా నైపుణ్యం ఉన్నప్పుడు ఉపాధి అవకాశాలు అందుతాయని, దీనిని ప్రతి ఒక్క విద్యార్థి గుర్తు పెట్టుకోవాలని అన్నారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థ కూడా సేవారంగం ప్రాధాన్యత నుంచి ఉత్పత్తి రంగం వైపు ప్రయాణం కొనసాగిస్తుందని కలెక్టర్ తెలిపారు. ప్రపంచానికి ఉత్పత్తి కేంద్రంగా భారతదేశం ఆవిర్భవిస్తుందని, ఎప్పటికప్పుడు లభించే అవకాశాలను అందిపుచ్చుకునేలా మనం తయారు కావాలని కలెక్టర్ సూచించారు. పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ... దేశంలో స్కిల్ గ్యాప్ బాగా ఉందని, విద్యార్థులు చేసే కోర్సులకు, బయట పరిశ్రమల అవసరాలకు చాలా తేడాలు ఉన్నాయని గమనించిన ప్రభుత్వం ప్రైవేటు సంస్థలతో సమన్వయం చేసుకుంటూ ఏటీసీ సెంటర్ లను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల ఉత్పత్తి మన రాష్ట్రంలో పెరుగుతుందని, ఈ రంగం వైపు యువత దృష్టి సారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ఏటిసి ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాసచారి, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, కార్మిక శాఖ సహాయ కమీషనర్ కృష్ణవేణి, స్థానిక కార్పొరేటర్ సత్యనారాయణ, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, పాల్గొన్నారు.

## కుక్కడంలో కుక్కల భయం.. ఇకనైనా అధికారులు స్పందించాలి



**మాడుగులపల్లి,అక్టోబర్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మండలంలోని కుక్కడం గ్రామంలో కుక్కలు అధికంగా సంచరిస్తున్నాయి. ప్రస్తుతం కుక్కల దాడిలో గాయపడిన వ్యక్తులకు రెబిస్ వ్యాధి సోకి, వ్యాధి లక్షణాలతో మెల్ల, మెల్లగా తన యొక్క ఆరోగ్యం క్షీణించి మరణిస్తున్న విషయం అందరికి తెలిసిందే, కాలనీ లలో చిన్న పిల్లలను విచక్షణా రహితంగా కుక్కలు గుంపులుగా చేరి, పిల్లలను పీక్క తింటున్న వీడియోస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న విషయం అందరికీ తెలిసిందే, కావున గ్రామంలో ఎక్కడ చూసినా కుక్కలు అధికంగా కనపడటం వలన ప్రజలు ఇంట్లో నుండి, నిత్యవసర వస్తువులు కొనుగోలు చేయడం కోసం, బయటికి వెళ్లాలంటే భయపడుతున్నారు, మరియు ముఖ్యంగా చిన్న పిల్లలు స్కూలుకు బయలుదేరే సమయంలో బయటికి రావాలంటే తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. కావున గ్రామ ప్రజలను కుక్కల భారీ నుండి కాపాడాలని అధికారులను కోరుతున్నారు.

## మాజీ ఎమ్మెల్యే గండ్ర పరామర్శ





**గణపురం:అక్టోబర్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మండలంలోని చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్ రావు మాతృమూర్తి శారదా దశదినకర్మ కార్యక్రమంలో సోమవారం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి పాల్గొని ఆమె చిత్రపట్టం వద్ద నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. వారి వెంట బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గొట్టిముక్కల కేశవ్ రావు, భూపాలపల్లి ఏఎంసి మాజీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు గారు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి, పిఎసిఎస్ మాజీ ఛైర్మెన్ పోరెడ్డి పూర్ణచందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీలు, మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, జిల్లా యూత్ నాయకులు గాజర్ల చింటూ గౌడ్, హాఫీజ్ పాల్గొన్నారు.

# పేదల పక్షాన భూ పోరాటాలు చేసిన దివంగత నేత కామ్రేడ్ గుండా మల్లేష్ 5వ వర్ధంతి వేడుకలు





**• నివాళులర్పించిన భారత కమ్యూనిస్టు పార్టీ నేతలు, ప్రముఖులు**




**బెల్లంపల్లి,అక్టోబర్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గంలో బెల్లంపల్లి , కాసీపేట , తాండూర్ మండలాల్లో మాజీ బెల్లంపల్లి ఎమ్మెల్యే, సిపిఐ దివంగత నేత కామ్రేడ్ గుండా మల్లేష్ 5 వ వర్ధంతి వేడుకలు ఘనంగా నాయకులు కార్యకర్తలు నిర్వహించారు. బెల్లంపల్లి సిపిఐ పట్టణ కార్యాలయంలో పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారత కమ్యూనిస్టు పార్టీ మంచిర్యాల జిల్లా కార్యదర్శి రాముడు లక్ష్మణ్ విచ్చేసి, గుండా మల్లేష్ గారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగినది. ఈ సందర్భంగా రాముడు లక్ష్మణ్ మాట్లాడుతూ అమరజీవి కామ్రేడ్ గుండా మల్లేష్ సామాన్య రైతు కుటుంబంలో పుట్టి భారత కమ్యూనిస్టు పార్టీలో అంచలంచెలుగా ఎదిగి నాలుగుసార్లు బెల్లంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గా బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలకు మరి ఆసిఫాబాద్ నియోజకవర్గ ప్రజలకు వారి యొక్క సేవలను అందించడం జరిగిందన్నారు. నాటి నుండి తుదిశ్వాస వరకు బడుగు బలహీన పేద వర్గాల ప్రజల కోసం అలుపెరుగని పోరాటం చేసిన గుండా మల్లేష్ మన మధ్యలో లేకపోవడం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నే కాదు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కి తీరని లోటుగా ఏర్పడతా ఉన్నది, 1983, 1985 1994 కొత్తగా ఏర్పడిన బెల్లంపల్లి నియోజకవర్గంలో ఒకసారి మొత్తంగా నాలుగు సార్లు ఎమ్మెల్యే గెలిచిన గుండా మల్లేష్ భూమిలేని వారికి భూమి ఇచ్చి ఇల్లు లేని వరకు ఇండ్లు పంచినారని, ప్రస్తుత రోజుల్లో సర్పంచ్ గా కౌన్సిలర్ గా గెలిచిన వాళ్లే కోట్లకు పరిగెత్తుతుంటే నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన గుండా మల్లేష్ అవినీతికి తావు లేకుండా నిస్వార్థంగా ప్రజా శ్రేయసుకు పాటుపడినటువంటి గుండా మల్లేష్ ని ఆదర్శంగా తీసుకొని పార్టీ శ్రేణులు కూడా నిస్వార్థంగా ప్రజా ప్రయోజనాలపై పాటుపడాలని వారన్నారు, ఎఐటియుసి సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ మిట్టపల్లి వెంకట్ స్వామి మాట్లాడుతూ ఆనాడు తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా శ్రీక ృష? కమిటీ మన్మోహన్ సింగ్, సోనియాగాంధీ ముందు తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను సిపిఐ పార్టీ శాసనసభ పక్ష నేతగా తెలంగాణ వాదాన్ని వినిపించి ఆనాడు రాష్ట్ర సాధనలో శక్తివంచనకు తావులేకుండా పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగిందాని అన్నారు. కాసిపేట మండల కేంద్రంలో ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి దాగం మల్లేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంస్కరణ సభలో వారు మాట్లాడుతూ పార్టీ ప్రజాసంఘాల నిర్మాణంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఎనలేని సేవలందించినటువంటి గుండా మల్లేష్ ఈ రోజు మనలో లేవకపోవడం చాలా బాధాకరమని వారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఎక్కడ బుటకపు ఎన్కౌంటర్లు జరిగినా అమరుల పార్థివ దేహాలను వారి యొక్క కుటుంబాలకు అప్పగించి అంతిమయాత్రలు పూర్తి అయ్యే వరకు అక్కడే ఉండేవారని, కార్మికుల కోసం కర్షకుల కోసం సంఘటిత, అసంఘటిత కార్మికుల కోసం రాజీలేని పోరాటాలు చేశారని తెలంగాణ రైతంగ సాయుధ పోరాట అమరవీరుల ఆశ సాధనలో గుండా మల్లేష్ గారు ఎనలేని సేవ చేశారని వారన్నారు, తాండూర్ మండల కేంద్రంలోని భగత్ సింగ్ భవన్‌లో తాండూర్ మండల కార్యదర్శి కొండు బానేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ ఆనాటి నుండి భారత కమ్యూనిస్టు పార్టీ అగ్రనాయకత్వం గుండ మల్లేష్ చేసినటువంటి పోరాటాలు గుర్తుతెచ్చుకొని మరి ఈనాటి ప్రస్తుత పరిస్థితులలో గుండా మల్లేష్ లేని లోటు కొట్టొచ్చినట్టు కనిపిస్తుందని వారన్నారు. బెల్లంపల్లి కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు చిప్ప నర్సయ్య, మహిళా సమాఖ్య సీనియర్ నాయకురాలు గుండా సరోజ, జిల్లా అధ్యక్షులు బొల్లం సోని, కామెర మల్లయ్య మాజీ ఎంపీపీ, బెల్లంపల్లి మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కొంకుల రాజేష్, పట్టణ సహాయ కార్యదర్శి బొల్లం తిలక్ అంబేద్కర్, బికేఎంయు జిల్లా కార్యదర్శి గుండా చంద్ర మాణిక్యం, డి హెచ్ పిఎస్ జిల్లా అధ్యక్షులు డిఆర్ శ్రీధర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు రత్నం రాజం, అంకుశం సీనియర్ నాయకుడు మూల శంకర్ గౌడ్, బెల్లంపల్లి పట్టణ కౌన్సిల్ సభ్యులు బండారి శంకర్, శనిగారపు రాజేందర్,స్వామి దాస్,రత్నం ఐలయ్య, ప్రభుదాస్, గుండ ప్రశాంత్ గుండా శంకర్ , గోలేటి రాయలింగు, కే తిరుపతి, బియ్యాల పద్మ, బూర్ల సమ్మయ్య, లక్ష్మి కిరణ్, కాసీపేట మండల కార్యక్రమంలో మండల కార్యదర్శి జాడి పోశం, కురిసింగ్ హనుమంతరావు, దాడి గట్టయ్య, గట్టు సర్వేశం, దాగం రాజలింగు, బండారి సత్తయ్య,పులి శంకర్, దుర్గం పోశం, వెంకటేష్, తాండూర్ మండల కేంద్రంలోని సిపిఐ తాండూర్ మండల సహాయ కార్యదర్శి నరాల ప్రహ్లాద్, తాండూర్ మండల ఆర్గనైజ్ సెక్రటరీ వాసాల నాగరాజు, సిపిఐ తాండూర్ మండల కోశాధికారి పట్టి శంకర్ నాయకులు ఎడ్ల గోపాల్ నీలాయపల్లి మిట్ట శ్రీనివాస్, కొండు సాయికుమార్, ఎలిగేటి భీమేష్ మీసాల సన్యాసి తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించండి

**• ఇప్పటికే రైతులు తక్కువ ధరకు దళారులకు అమ్ముకుంటున్నారు • రైతుకు మద్దతు ధర ఖచ్చితంగా చెల్లించాలి: మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**



**షాద్ నగర్, అక్టోబర్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను తక్షణమే ప్రారంభించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో రైతులు ఇప్పటికే పంటలను కోస్తూ ధాన్యాన్ని నిల్వ చేసుకుంటున్నారని, కొందరు రైతులు తక్కువ ధరకే దళారులకు అమ్ముకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ యేడు మొక్కజొన్న దిగుబడి అధికంగా వచ్చే అవకాశం ఉందని, అందుకు తగిన విధంగా ప్రభుత్వం మౌలిక వసతులను కల్పించాలని కోరారు. ప్రభుత్వ మద్దతు ధర రూ.2400 ఉందని, ప్రతి రైతుకు ప్రభుత్వం మద్దతు ధర వర్తించే విధంగా సమంత శాఖ అధికారులు చొరవ చూపాలని కోరారు. పలు ప్రాంతాలలో ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల గ్రామీణ ప్రాంతాల రైతులు తమ పంటను కేవలం రూ.1800 నుంచి 2000 లకే క్వింటాలు చొప్పున అమ్ముకొని నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి క్లస్టర్ పరిధిలో ప్రభుత్వ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు సంపూర్ణ సహకారం అందించాలని సూచించారు.

# ఖమ్మం నగరాన్ని ఆదర్శ నగరంగా తీర్చిదిద్దాలి

**- 10 రోజుల ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ తో నగరంలో మార్పు స్పష్టంగా కనిపించాలి**

**- నగర వ్యాప్తంగా రోడ్లు, పార్కులు, సెంటర్లు పూర్తిగా శుభ్రంచేయాలి**

**- తెల్లవారుజామున నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ పనులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**










**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్) :** నగరాన్ని మెరుగైన పారిశుద్ధ్య సేవలతో ఆదర్శ నగరంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం తెల్లవారుజామున జిల్లా కలెక్టర్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి నగరంలో పర్యటించి, ప్రధాన రహదారులు, పార్కులు, మయూరి సెంటర్, వైరారోడ్, ప్రభుత్వ హాస్పిటల్, ఇల్లందు క్రాస్ రోడ్ సెంటర్ లలో పరిశుద్ధ్య పనులను తనిఖీ చేశారు. చెత్త సేకరించే కార్మికులు, జవాలతో కలెక్డర్ ముచ్చటించారు. సైడ్ డ్రెయిన్లు శుభ్రపర్చాలని, రోడ్డు లో పేరుకపోయిన మట్టి ఎత్తివేయాలని, డివైడర్స్ లోని మొక్కలను కాపాడాలని, పారిశుద్ధ్యం పనులు ముమ్మరంగా చేయాలని సూచించారు. పర్యటనలో బైపాస్ రోడ్, ఎన్టీఆర్ సర్కిల్, శ్రీశ్రీ రోడ్ లలో మరమత్మలు చేసిన గుంతల నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. ఖమ్మంలో పది రోజులపాటు ప్రత్యేక ప్రణాళికతో పారిశుద్ధ్య డ్రైవ్ ను చేపట్టామన్నారు. నగరంలో మరింత మెరుగ్గా పారిశుద్ధ్య నిర్వహణకు చర్యలు చేపట్టామన్నారు. చెత్తను శుభ్రం చేసి, మురుగునీరు నిల్వకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రత్యేక డ్రైవ్ రోజువారీ పారిశుధ్య పనులకు దోహదంగా ఉంటుందని అన్నారు. చెత్త తో ఉన్న ప్రాంతాలను శుభ్రం చేసిన తర్వాత ముందు, ఆ తరువాత తేడాను తెలియజేసేలా ఫోటోలు తీయాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. నగరంలోని ప్రధాన రోడ్లు, అంతర్గత రోడ్లలో ఎక్కడ చెత్త ఉండకుండా శుభ్రం చేయాలని, వర్షాల వల్ల పేరుకుపోయిన మట్టి తొలగించాలని అన్నారు. ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ క్రింద శానిటేషన్ నిర్వహించిన ప్రాంతాలను ఆకస్మికంగా తనిఖీ చేస్తానని, అక్కడ ఎటువంటి మార్పు లేకుండా అపరిశుభ్రంగా ఉన్నట్లు తెలిస్తే సంబంధిత జవాన్, ఇతర అధికారులపై చర్యలు ఉంటాయని కలెక్టర్ హెచ్చరించారు. నగరంలో 15 రోజులలో ప్రధాన రహదారిపై ఎక్కడా గుంతలు లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమీషనర్ అనిల్ కుమార్, ఇఇ కృష్ణలాల్, గ్రీనరీ అధికారిణి రాధిక, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు, సూపర్వైజర్, జవాన్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల ఎంఐఎం పార్టీ పట్టణ కమిటీ రద్దు..

**• పార్టీ లైన్ దాటితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు..**

**• ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ వెల్లడి...**







**జగిత్యాల అక్టోబర్ 13(పిసిడబ్ల్యూ న్యూస్):** పార్టీ హైకమాండ్ ఆదేశాలతో జగిత్యాల ఎంఐఎం పార్టీ పట్టణ కమిటీని రద్దు చేసినట్లు ఎంఐఎం పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, సోమవారం ప్రకటించారు. ఎంఐఎం పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాలతో కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఎంఐఎం పార్టీ ఇన్చార్జ్ యాసర్ అర్ఫత్ సూచనల మేరకు గులాం అహ్మద్ హుస్సేన్ జగిత్యాలలో పర్యటించారు. జగిత్యాల పట్టణంలోని రాయల్ ఫంక్షన్ హాల్ లో ఎంఐఎం పార్టీ జగిత్యాల జిల్లా సీనియర్ నాయకులు, ముఖ్య కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడి, వారి అభిప్రాయాలను తెలుసుకొని, ఎంఐఎం పార్టీ అధిష్టానానికి ఫోన్ ద్వారా సమాచారాన్ని చేరవేశారు. పార్టీ హైకమాండ్ ఆదేశాలతో ఎంఐఎం పార్టీ జగిత్యాల పట్టణ కమిటీనీ రద్దు చేసినట్లు గులాం అహ్మద్ హుస్సేన్ వెల్లడించారు. పార్టీని అస్థిరపరిచేందుకు కుట్రలు చేస్తే సహించేది లేదని, పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించే వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎంతటి వారైనా పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి పని చేయాలి తప్ప, పార్టీ పదవిని అడ్డుపెట్టుకొని, దిగజారుడు రాజకీయాలకు పాల్పడితే, ఇష్టానుసారంగా వ్యవహరిస్తామంటే ఊరుకునేది లేదన్నారు. పార్టీ కంటే వ్యక్తులు గొప్పవాళ్లు కాదని, పార్టీ అధినేత నిర్ణయమే శిరోధార్యం అని, పార్టీయే సుప్రీం అని గులాం అహ్మద్ తేల్చి చెప్పారు. పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి పని చేసే వారికి అధిష్టానం దృష్టిలో, ప్రజల దృష్టిలో మంచి సుస్థిర స్థానం ఉంటుందన్నారు. పార్టీని అస్థిరపరిచి ప్రజల్లో చులకన అయ్యే వ్యక్తులకు ఎంఐఎం పార్టీలో ఎప్పుడు స్థానం ఉండబోదని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో ఎంఐఎం పార్టీ హై కమాండ్ ఆదేశాల మేరకు జగిత్యాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం మొదలవుతు ఒదన్నారు. సభ్యత్వ నమోదులో ఎన్నికైన వార్డు కమిటీల అధ్యక్షుల ద్వారా నూతన పట్టణ కమిటీని ఏర్పాటు చేస్తామన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్ వంటి రాజకీయ పార్టీలతో ఎంఐఎం పార్టీ పొత్తు ఉండబోదని ఇదివరకే తమ అధినేత ప్రకటన చేశారని, జగిత్యాల పట్టణంలోని 20వార్డుల్లో పార్టీ కమిటీలు ఏర్పాటు చేస్తున్నామని, మున్సిపల్ ఎన్నికల్లో 20వార్డుల్లో పోటీ చేస్తామని, కనీసం 15 గెల్చుకొని, జగిత్యాల మున్సిపల్ కౌన్సిల్ పై ఎంఐఎం పార్టీ జెండా ఎగురవేస్తామన్నారు. ఎంఐఎం పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని, నిత్యం ప్రజల్లో ఉం టూ ప్రజా సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారం కోసం కృషి చేయాలని, క్రమశిక్షణను ఉల్లంఘించవద్దని పార్టీ నియమ నిబంధ నలకు కట్టుబడి ఉండాలని దిశా నిర్దేశం చేశారు. ఎంఐఎం మాజీ ఎంఐఎం కౌన్సిలర్ రజియుద్దిన్, యూత్ నాయకుడు సుమేర్, కోరుట్ల అధ్యక్షుడు అబ్దుల్ రఫీ, మెట్పల్లి అధ్యక్షుడు మహమ్మద్ అఖిల్, జగిత్యాల నాయకులు హాఫిజ్ అసద్, ఆమెర్, ఇలియాజ్, నౌమాన్, రెహాన్, వాజిద్, ఫయాజ్ అలీ, ఇక్రామ్, తౌసిఫ్, ఆయన్, సోహైల్, కోరుట్ల నాయకులు వాజిద్, రహీమ్, హాఫీజ్ ఖురేషి, మెట్ పల్లి నాయకులు ఛాన్, ఘనీ రహ్మాన్, హుస్సేన్, అసిఫ్, షోయబ్ తదితరులు పాల్గొన్నారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదు



**- నియోజకవర్గ అభివృద్ధిపై నిరంతర పర్యవేక్షణ**

**మహబూబాబాద్ అక్టోబర్ 13(పిసిడబ్ల్యూ న్యూస్):** విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని శాసనసభ్యులు వైద్యులు భూక్య మురళి నాయక్ హెచ్చరించారు.సోమవారం నియోజకవర్గ కేంద్రంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యంలో నీటిపారుదల శాఖ అధికారులతో శాసనసభ్యులు వైద్యులు భూక్య మురళి నాయక్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నీటి పారుదల అధికారులతో మాట్లాడుతూ నియోజకవర్గంలోని సాగునీటి సమస్య ఎక్కడ తలెత్తకుండా చూడాలని, ఇక్కడ సమస్య తలెత్తిన వాటి పరిష్కారానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టి సమస్యలు పరిష్కరించి రైతులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు. శాసనసభ్యునిగా ఎన్నికైన దగ్గర నుండి నియోజకవర్గ అభివృద్ధి తన లక్ష్యంగా వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు ఎక్కడ ఎలాంటి సమస్య తలెత్తిన వాటి పరిష్కారానికి అధికారులకు తగు సూచనలు చేస్తూ ముందుకు సాగుతున్న శాసనసభ్యుని నిర్ణయాల పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలో ఎప్పుడు వర్షాలతో వరదలు వచ్చినప్పుడు తక్షణమే ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు రైతులకు, ప్రజలకు తానున్న అంటూ, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ చర్యలు చేపడుతూ పనులు చేస్తున్న శాసనసభ్యులు మురళి నాయక్ సేవలు ప్రశంసనీయమని పలువురు ఆనందాన్ని సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలో గతంలో అనేకమంది శాసనసభ్యులు ప్రాతినిధ్యం వహించినప్పటికీ ప్రజల పట్ల ఇంత శ్రద్ధ చూపిన నాయకుడు లేడని ప్రజలు పేర్కొంటున్నారు. నియోజకవర్గ అభివృద్ధి తన లక్ష్యంగా ముందుకు సాగుతున్న శాసనసభ్యులు అధికారులను ఎప్పటికప్పుడు పనుల విషయంలో పురమయిస్తూ విధుల్లో పరుగులు పెట్టిస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో శాసనసభ్యులు వైద్యులు భూక్య మురళి నాయక్ ఇరిగేషన్ శాఖ పై దృష్టి సారించలేదు.కనీసం ఇరిగేషన్ అధికారులతో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేయలేదు. ఎమ్మెల్యేగ గెలిచినప్పటి నుండి అన్ని శాఖల అధికారులతో రివ్యూ లు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు.ఇదే క్రమంలో నీటి పారుదల శాఖ అధికారులతో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేసి మానుకోట రికార్డు బ్రేక్ చేశారు. చివరి ఆయకట్టు వరకు నీరు అందించేందుకు రేవంత్ సర్కార్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తుందన్నారు.గతంలో నిర్మించిన కెనాల్ లో డిబిఎం కెనాల్ పూడికతో నిండి చెట్ల పొదల ముళ్ళ పోదలతో నిండిపోయి డిబిఎమ్ కెనాల్ ద్వారా నీరు వెళ్లకుండా ఇబ్బందులకు గురవుతుందని ఇకనుండి కెనాల్ లో పూడిక నిలువలు ఉండకుండా చూడాలని అధికారులకు ఆదేశించారూ. అలాంటి ఘటనలు పునరావృతం అయితే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమీక్ష సమావేశంలో ఇరిగేషన్ శాఖ అధికారులు ఎస్సీ రామకృష్ణ,ఈఈ వీరస్వామి, ఈఈ అప్పయ్య, ఏఈఈ శ్రావణి పాల్గొన్నారు.

# రైతులకు టార్పాలిన్లు పంపిణీ చేసిన చైర్మన్,వైస్ చైర్మన్



**రామన్నపేట అక్టోబర్ 13(పిసిడబ్ల్యూ న్యూస్):** రామన్నపేట మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లో రైతులకు మార్కెట్ కమిటీ చైర్మన్ బీమ్ భుక్య నాయక్, వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి రైతులకు సోమవారం టార్పాలిన్ లు ,పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మార్కెట్ కు ధాన్యం తెచ్చిన ప్రతి రైతుకు టార్పాలిన్ పట్టాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అకాల వర్షాలు కురుస్తున్నందున రైతులు ధాన్యం తడవకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మార్కెట్ కమిటీలో 1200 టార్పాన్లు అందుబాటులో ఉన్నాయని, కావలసిన రైతులు అధికారులను సంప్రదించి తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ నంద్యాల బిక్షంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగుల రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మేడి రవిచంద్ర, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దగోని వెంకటేశం, ఎండి జమీరుద్దీన్, గోదాసు పృథ్వీరాజ్, ఎండి అక్రమ్, కూనూరు కృష్ణ, సాల్వేర్ లింగం, , రవి, రాపోలు ఉపేందర్, కొండం లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్ అమలు చేయకుంటే ఉద్యమం చేస్తాం


**- ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి: బండి రమేష్**



**నర్సింహులపేట,అక్టోబర్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** బీసీలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన 42 శాతం రిజర్వేషన్ హామీ అమలు చేయకుంటే మరో బీసీ ఉద్యమం తప్పదని బీసీ సంఘం మండల అధ్యక్షుడు బండి రమేష్ హెచ్చరించారు. అనంతరం సోమవారం తొలి అక్షరం మీడియాతోఆయన మాట్లాడుతూ.. బీసీలకు ఇచ్చిన 42 శాతం రిజర్వేషన్ల హామీని అమలు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ బాధ్యత అన్నారు. చట్టబద్ధత లేకుండా రిజర్వేషన్లు ఇచ్చామని చెప్పి ఇప్పటికీ అమలు చేయకపోవడం బీసీ వర్గాల్లో తీవ్ర అసంతృప్తిని రేకెత్తిస్తోందన్నారు.బీసీలకు హామీ చేసిన రిజర్వేషన్లను తక్షణమే అమలు చేయాలని, లేకపోతే బీసీ సమాజం పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతుందని ఆయన హెచ్చరించారు.

# మదర్ డైరీ రక్షణ కోసం ఆలేరులో రౌండ్ టేబుల్ సమావేశం

**• పాల రైతుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి • తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన 5 రూ.ల ఇంసెంటివ్ వెంటనే చెల్లించాలి • మదర్ డైరీని కాపాడుకొని ప్రజలను అదుకుందాం • అఖిలపక్షం ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరులో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశం • బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రాంచంద్రా రెడ్డి**




**యాదాద్రి అక్టోబర్ 13(పిసిడబ్ల్యూ న్యూస్):** మదర్ డైరీని రక్షించుకోవడం, పాల రైతుల హక్కులను కాపాడుకోవడం కోసం అఖిలపక్షం ఆధ్వర్యంలో ఆలేరులో సోమవారం రోజున రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రాంచంద్రా రెడ్డి మాట్లాడుతూ,పాల రైతుల సమస్యలను ప్రభుత్వం అత్యవసరంగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు.పాల రైతులకు పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలి.అలాగే తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన లీటరుకు ?5 ఇన్సెంటివ్‌ను ఆలస్యం చేయకుండా విడుదల చేయాలి అని వారు కోరారు. “మదర్ డైరీ రైతుల ఆదాయానికి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఆధారం. దాన్ని కాపాడుకోవడం అంటే ప్రజల జీవనోపాధిని రక్షించుకోవడమే” అని తెలిపారు.మదర్ డైరీ రక్షణకు సంబంధించి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని అఖిలపక్షం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది.ఈసమావేశంలో వివిధ రాజకీయ పార్టీలు,రైతు సంఘాల ప్రతినిధులు,పాలు సరఫరా సంఘాల నాయకులు పాల్గొన్నారు.





## ఆనంద్ దేవరకొండ..తక్షకుడు

బేబి సినిమాతో సూపర్ హిట్టు కొట్టాడు ఆనంద్‌దేవరకొండ. ఆ తర్వాత వినోద్ అనంతోజ్ డైరెక్షన్‌లో నటించిన మిడిల్ క్లాస్ మెలోడీస్ బాక్సాఫీస్ వద్ద మంచి టాక్ తెచ్చుకుంది. వినోద్ అనంతోజ్, ఆనంద్ దేవరకొండ కాంబోలో మరో సినిమా రాబోతుంది. ఈ ఇద్దరూ ఈ సారి విభిన్న కథాంశంతో వస్తున్నట్టు తాజాగా రిలీజ్ చేసిన పోస్టర్ చెబుతోంది. ఆనంద్ దేవరకొండ నటిస్తున్న నెట్‌ప్లిక్స్ ఒరిజినల్ సీరిస్ ఈ ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రకటిస్తూ టైటిల్, ఫస్ట్ లుక్‌ను విడుదల చేసింది. ఇందులో ఆనంద్ దేవరకొండ నక్సలైట్‌గా కనిపించబోతున్నట్టు క్లారిటీ ఇచ్చేశారు మేకర్స్. వేటగాడి చరిత్రలో జింకలు దోషులు.. అనే క్యాప్షన్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ మూవీలో లాపతా లేడీస్ ఫేం నటాన్షి గోయెల్ టాలీవుడ్ ఎంట్రీ ఇస్తోంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్ర్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ప్రీమియర్ డేట్‌తోపాటు ఇతర వివరాలపై రానున్న రోజుల్లో క్లారిటీ ఇవ్వనుంది ఆనంద్ దేవరకొండ టీం. తిరుగుబాటు ప్రతీకార డ్రామా నేపథ్యంలో వచ్చే ఈ చిత్రంపై ఫస్ట్ లుక్‌తో అంచనాలు పెరిగిపోతున్నాయి. థియేటర్‌తో పాటు ఓటీటీలో విడుదలైన సినిమాలు కూడా ఆదరణ సొంతం చేసుకుంటోన్న విషయం తెలిసిందే. ఓటీటీ ట్రెండ్‌ను ఫాలో అవుతూ యంగ్ హీరో ఆనంద్ దేవరకొండ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యారు. ఇలా యాక్షన్ ఫిల్మ్‌తో ఓటీటీ ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఆయన ప్రధాన పాత్రలో రానున్న చిత్రం 'తక్షకుడు'. నెట్‌ప్లిక్స్ వేదికగా విడుదల కానుంది. వినోద్ దర్శకత్వంలో ఇది రూపొందుతోంది. 'వేటగాడి చరిత్రలో జింక పిల్లలే నేరస్థులు..' అంటూ ఓ పోస్టర్‌ను పంచుకున్నారు. త్వరలోనే దీనికి సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడించనున్నారు.

# ఒక్క ముద్దు సన్నివేశం లేదు

## తెలుసుకదా ట్రైలర్ విడుదలలో సిద్ధూ

సిద్ధు జొన్నలగడ్డ కథానాయకుడిగా రూపొందిన రొమాంటిక్ డ్రామా మూవీ 'తెలుసు కదా' రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి కథానాయికలు. కాస్ట్యూమ్ డిజైనర్ నీరజ కోన ఈ సినిమాతో దర్శకురాలిగా పరిచయం అవుతున్నారు. ఈ మూవీ అక్టోబరు 17న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ట్రైలర్‌ను సోమవారం విడుదల చేశారు ఈ నేపథ్యంలో తాజాగా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు. అందులో టీమ్ పంచుకున్న విశేషాలివి. సిద్ధూతో రొమాంటిక్ సినిమా తీయాలనే ఆలోచన ఎలా వచ్చిందన్న ప్రశ్నకుఈ కాన్సెప్ట్‌కు సిద్ధూ అయితేనే న్యాయం చేయగలరని అనిపించింది. ఈ సినిమా షూటింగ్ చాలా ఎంజాయ్ చేశాం అని దర్శకురాలు నీరజ కోన అన్నారు. మొదట చూపిన ప్రచార చిత్రాలకు ఇప్పుడు రిలీజ్ చేసిన వాటికి సంబంధం లేనట్లు ఉంది? కావాలనే అలాంటి పోస్టర్స్ రిలీజ్ చేశారా? అని అడగ్గా కావాలని చేసింది కాదు. సినిమా ప్రారంభించినప్పటి నుంచి ప్రచార చిత్రాలు విడుదల చేస్తూ వచ్చాం అని సిద్ధూ అన్నారు. షూటింగ్ చేసే క్రమంలో కొన్ని మార్పులు చేశాం. అందుకే అలా డిఫరెంట్‌గా ఉన్నాయి. ట్రైలర్‌తో కథను చెప్పాలని అనుకున్నాం. దీపావళికి పోటీ చాలా ఉంది. ఆ సమయంలోనే విడుదల చేయడం రిస్క్ అనిపించడం లేదా? అంటే.. రిస్క్ ఉన్నచోటే విజయం ఉంటుంది. నా గత చిత్రం అనుకున్న స్థాయిలో అలరించలేకపోయింది. ఒక సినిమా నన్ను కింద పడేస్తే.. మరొకటి టాప్‌లో చేర్చుతుందని నమ్ముతాను. ఈ సినిమాలో పాత్ర 'టిల్లు' పాత్రను పోలి ఉందా? అని అంటే...దానికి, దీనికి సంబంధం ఉండదు. ఇందులో దానికి మించిన వినోదం ఉంటుందన్నారు. ఎప్పుడూ ఇద్దరు హీరోయిన్లతో మూవీ చేస్తున్నారని ఎందుకని అడిగితే...నేను ఇప్పటివరకూ ఇద్దరు హీరోయిన్లతో చేసింది ఒకే సినిమా 'కృష్ణా అండ్ హిజ్ లేడీ'. దానిలో ముగ్గురు హీరోయిన్లు ఉన్నారు. 'టిల్లు స్క్వేర్'లో అతిథి పాత్రలో మరో హీరోయిన్ ఉన్నారంతే. లవ్ స్టోరీ కాబట్టి దానికి తగినట్లే తెరకెక్కించారు. ఇందులో ముద్దు సన్నివేశాలు లేవు. ఒక్క ముద్దు సీన్ కూడా ఉండకూడదు అని కథ చెప్పినప్పుడే నీరజకు కండీషన్ పెట్టా. ఇది ఫ్యామిలీ మూవీ. ఇద్దరు హీరోయిన్లు, దర్శకురాలు, నిర్మాత.. అందరూ మహిళలే.. వాళ్లందరితో వర్క్ చేయడం సరదాగా అనిపించింది. రాశీ ఖన్నా అయితే క్లైమాక్స్‌లో నేను చేయను అని 40 నిమిషాలు సెట్ నుంచి వెళ్లిపోయింది. 'నా బాయ్‌ఫ్రెండ్ ఇలా చేస్తే నేను అంగీకరించను' అని పక్కకి వెళ్లి కూర్చొంది. ఇది కేవలం పాత్ర అని చెప్పి తీసుకొచ్చాను. సెట్‌లో 16 మంది మహిళలు ఉండేవారు. వాళ్లందరిలో నేను ఒక్కడినే ఉండేవాడిని. ఇకపోతే సినిమా అన్నాక.. డబ్బులు వస్తుంటాయి, పోతుంటాయి.. నాకు రికవరీ అనేది ఎమోషనల్‌గా కావాలి. ఫైనాన్షియల్‌గా కాదు. రవితేజతో గతంలో ఒక సినిమా ఎ÷-లాన్ చేశాం. కానీ, అది ఆగిపోయింది. ఒకవేళ మా ఇద్దరికీ సరిపోయే కథ ఉంటే కచ్చితంగా చేస్తాం అని సిద్ధూ అన్నారు.



## నేషనల్ క్రష్ ట్యాగ్.. షిఫ్ట్ ?

నేషనల్ క్రష్ అంటే చాలు.. ఎవరికైనా రష్మిక మందన్న పేరు వెంటనే గుర్తుకొస్తుంది. నార్త్ టు సౌత్.. వరుసగా బ్లాక్ బస్టర్ హిట్స్ తో దూసుకుపోతున్న అమ్మడు.. కొన్నాళ్లుగా నేషనల్ ట్యాగ్ తో సందడి చేస్తోంది. ఇప్పుడు ఆ ట్యాగ్ షిఫ్ట్ అవుతుందా అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. కొన్ని గంటలుగా సోషల్ మీడియాలో అదే ట్రెండ్ అవుతోంది. కన్నడ బ్యూటీ రుక్మిణీ వసంత్ సప్త సాగరాలు దాటి మూవీతో తెలుగు సినీ ప్రియులకు చేరువైన విషయం తెలిసిందే. తన అందం, అభినయంతో ప్రేక్షకుల్ని మెప్పించిన అమ్మడు.. ఇప్పుడు ఓ రేంజ్ లో దూసుకెళ్తున్నారు. వరుస ఛాన్సులు అందుకుని జోరు మీద ఉన్న ఆమె.. త్వరలోనే జూనియర్ ఎన్టీఆర్ మూవీతో టాలీవుడ్ లోకి రానున్నారు. రీసెంట్ గా రిలీజ్ అయ్యి బ్లాక్ బస్టర్ గా నిలిచిన కాంతార చాప్టర్ 1లో యువరాణి పాత్రలో అదరగొట్టారు. కనకవతిగా అమ్మడి యాక్టింగ్ కు అంతా ఫిదా అయ్యారు. యువరాణిగా చూపించిన గాంభీర్యానికి అట్రాక్ట్ అయ్యారు. క్లైమాక్స్ లో తనలోని టాలెంట్ మొత్తాన్ని బయటపెట్టి ఒక్కసారిగా తనవైపునకు అందరి దృష్టిని తిప్పుకున్నారనే చెప్పాలి. దీంతో ఇప్పుడు అంతా ఆమెను నేషనల్ క్రష్ అని పిలుస్తున్నారు. సోషల్ మీడియాలో కొన్ని గంటలుగా ఆ విషయాన్ని హ్యాష్ ట్యాగ్ తో ట్రెండ్ చేస్తున్నారు. ఇంకొందరు నెటిజన్లు.. రష్మిక ఫస్ట్ నేషనల్ క్రష్ అయితే రుక్మిణీ వసంత్ సెకండ్ నేషనల్ క్రష్ అంటూ కామెంట్లు పెడుతున్నారు. అమ్మడు పాన్ ఇండియా హీరోయిన్ అంటూ కితాబిస్తున్నారు. ఇక రుక్మిణీ వసంత్ విషయానికొస్తే.. కన్నడ మూవీ బీర్బల్ త్రయం మూవీతో సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చారు. ఆ తర్వాత అప్పుడో ఇప్పుడు ఎప్పుడో సినిమాతో టాలీవుడ్ లోకి వచ్చింది అమ్మడు. కానీ సూపర్ హిట్ మూవీ సప్త సాగరాలు దాటితో తెలుగు ఆడియన్స్ కు చేరువైంది. విమర్శకుల నుంచి కూడా ప్రశంసలు అందుకున్నారు రుక్మిణి. ఇటీవల కోలీవుడ్ యంగ్ హీరో శివ కార్తికేయన్ మదరాసితో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. తన నటనతో ఆకట్టుకున్నారు. ఇప్పుడు ఎన్టీఆర్- ప్రశాంత్ నీల్ కాంబినేషన్ లో రూపొందుతున్న డ్రాగన్ మూవీలో యాక్ట్ చేస్తున్నారు. కన్నడ స్టార్ హీరో యష్ టాక్సిక్ లో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇప్పుడు మరిన్ని సినిమాల్లో నటించేందుకు సిద్ధమవుతున్నారు.





## సంక్రాంతికి వస్తున్నాం హిందీలో రీమేక్

తెలుగు బ్లాక్‌బస్టర్ 'సంక్రాంతికి వస్తున్నాం' ఇప్పుడు బాలీవుడ్‌లో రీమేక్ కానుందంటూ నెట్టింట పలు వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. విక్టరీ వెంకటేష్, ఐశ్వర్య రాజేష్, మీనాక్షి చౌదరి ప్రధాన పాత్రల్లో అనీల్ రావిపూడి తెరకెకక్కించిన సంక్రాంతికి వస్తున్నాం చిత్రం గత సంక్రాంతి 2025 సందర్భంగా విడుదలై భారీ విజయాన్ని అందుకుంది . దిల్ రాజు నిర్మించిన ఈ సినిమా రూ.300 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్లతో ఇండస్ట్రీ హిట్ గా నిలిచింది. ఈ క్రమంలో చిత్రాన్ని బాలీవుడ్‌లో రీమేక్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు దిల్ రాజు. బాలీవుడ్ రీమేక్ స్టార్ అక్షయ్ కుమార్‌తో సంప్రదింపులు కూడా చేస్తున్నట్టు టాక్ నడుస్తుంది. అక్షయ్ కుమార్ ఇప్పటికే 'భూల్ భులయ్యా 2', 'రౌడీ రాథోర్', 'లక్ష్మీ' వంటి దక్షిణాది రీమేక్‌లతో హిట్ ట్రాక్‌లో ఉన్నారు. అయితే ఇటీవల వరుస ఎ÷-లాపులతో అక్షయ్ కుమార్ కెరీర్ ఒడిదుడుకుల్లో సాగుతోంది. ఈ సమయంలో ఆయన మళ్లీ సౌత్ ఇండస్ట్రీ సూపర్ హిట్ చిత్రం 'సంక్రాంతికి వస్తున్నాం' లాంటి కథను ఎంచుకుంటే సేఫ్ జోన్‌లో పడతాడని విశ్లేషకులు కూడా అంటున్నారు. బాలీవుడ్ ట్రేడ్ వర్గాల ప్రకారం, దిల్ రాజు ప్రస్తుతం ఈ సినిమాను హిందీలో నిర్మించేందుకు బాలీవుడ్ మేకర్స్‌తో చర్చలు జరుపుతున్నట్లు సమాచారం . వెంకటేష్ చేసిన పాత్రకు అక్షయ్ కుమార్ సరైన ఎంపిక అని చాలా మంది భావిస్తున్నారు.తెలుగులో ఈ సినిమా విజయానికి కథ కంటే కూడా వెంకటేష్ టైమింగ్, కామెడీ టచ్, అనిల్ రావిపూడి మేకింగ్ ప్రధాన కారణాలుగా నిలిచాయి. అయితే బాలీవుడ్ ప్రేక్షకుల అభిరుచికి అనుగుణంగా కథ, స్క్రీన్‌ప్లేలో మార్పులు చేయాల్సిన అవసరం ఉందని సినీ విశ్లేషకులు చెబుతున్నారు. అలాంటివి లేకపోతే , ఈ సినిమా డిజాస్టర్ అయ్యే అవకాశం ఉందని నెటిజన్ల అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## అఖండ 2 కోసం పండిట్ మిశ్రా బ్రదర్స్

తెరపై నందమూరి బాలకృష్ణ తాండవం చేస్తూ శత్రు సంహారం చేస్తుంటే, నేపథ్యంగా గంభీర స్వరంలో వినిపించే సంస్కృత శ్లోకాలు ప్రేక్షకుల్లో ఉద్రూతలూగించే అనుభూతిని కలిగిస్తాయి. అదే అనుభూతిని మళ్లీ పునరావృతం చేయడానికి సంగీత దర్శకుడు ఎస్.ఎస్. తమన్ సన్నద్ధమవుతున్నారు.'అఖండ 2: తాండవం' సినిమా కోసం తమన్ ప్రత్యేకంగా పండిట్ శ్రవణ్ మిశ్రా, పండిట్ అతుల్ మిశ్రా సోదర ద్వయాన్ని రంగంలోకి దింపారు. సంస్కృత శ్లోకాలు, వేదమంత్రాల పఠనంలో నిష్ణాతులైన వీరి స్వరాలు సినిమాలోని బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్‌కి ఆధ్యాత్మికత, మహిమాన్వితత కలగజేస్తాయన్న నమ్మకంతో తమన్ ఈ ప్రయత్నం చేసినట్లు చిత్రబృందం వెల్లడించింది.బాలకృష్ణ కథానాయకుడిగా, బోయపాటి శ్రీను దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం ఆధ్యాత్మికతతో కూడిన యాక్షన్ విజువల్ స్పెక్టకిల్‌గా తెరపైకి రానుంది. సంయుక్త కథానాయికగా నటిస్తుండగా, ఆది పినిశెట్టి, హర్షాలి మల్హోత్రా కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ భారీ చిత్రాన్ని 14 రీల్స్ ప్లస్ పతాకంపై రామ్ ఆచంట, గోపి ఆచంట సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సమర్పకురాలు ఎం. తేజస్విని నందమూరి.సినీ వర్గాల సమాచారం ప్రకారం ఈ చిత్రం డిసెంబరు 5న ప్రేక్షకుల ముందుకు రానుంది. తమన్ స్వరంలో శక్తిమంతమైన సంగీతం, మిశ్రా బ్రదర్స్ వేదోచ్చారణలు, బోయపాటి దర్శకత్వ దృక్పథం కలిసి ఈసారి బాక్సాఫీస్ వద్ద మరో అఖండ స్థాయిలో తాండవం చేయబోతున్నాయని పరిశ్రమ వర్గాల్లో చర్చ జరుగుతోంది.




## కిరణ్ అబ్బవరం 'కె-ర్యాంప్' ట్రైలర్ కు భారీ రెస్పాన్స్

యంగ్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న తాజా చిత్రం 'కె-ర్యాంప్'. ఈ సినిమా ట్రైలర్‌కు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. విడుదలైన కొద్ది సమయంలోనే యూట్యూబ్‌లో 33 లక్షలకు పైగా వ్యూస్‌ను, 86 వేలకు పైగా లైక్స్‌ను సొంతం చేసుకుని సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. ట్రైలర్‌కు వస్తున్న ఈ స్పందన సినిమాపై అంచనాలను పెంచుతోంది.ఈ చిత్రంలో కిరణ్ అబ్బవరం సరసన యుక్తి తరేజ హీరోయిన్‌గా నటించింది. జైన్స్ నాని దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను దీపావళి పండుగ సందర్భంగా అక్టోబర్ 18న థియేటర్లలో విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా, రుద్రాంశ్ సెల్యులాయిడ్ బ్యానర్‌పై శివ బొమ్మక్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.ప్రముఖ సంగీత దర్శకుడు చైతన్ భరద్వాజ్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు. సతీష్ రెడ్డి మాసం సినిమాటోగ్రఫీ బాధ్యతలు చేపట్టగా, చోటా కె ప్రసాద్ ఎడిటర్‌గా పనిచేస్తున్నారు. బ్రహ్మ కడలి ప్రొడక్షన్ డిజైనర్‌గా, రవీంద్ర రాజా సంభాషణల రచయితగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం ట్రైలర్‌కు వస్తున్న అద్భుతమైన స్పందనతో చిత్ర యూనిట్ సంతోషం వ్యక్తం చేస్తోంది. దీపావళికి థియేటర్లలోకి రానున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది.

